ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
3
బుధవారం 17 ఏప్రిల్ 2024


తెనాలి బోసురోడ్డులో చలువ పందిళ్లు

శ్రీరామ జయజయరామ


తెనాలి గాడిబావి సెంటర్‌లో సిద్ధమైన కల్యాణ వేదిక

- జిల్లా అంతటా నేడే నవమి వేడుకలు
- కల్యాణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

బాపట్ల,తెనాలిఅర్బన్, ఏప్రిల్ 16: శ్రీరామ.. జయజయ రామ అంటూ భక్తులు నవమి వేడుకలకు సిద్ధమయ్యారు. బుధ వారం వాడవాడలా శ్రీరామనవమి వేడుకలకు విస్తృ తంగా ఏర్పాట్లు జరిగాయి. ఆలయాలతో పాటు కూడళ్లలో ఏర్పాటు చేసిన పందిళ్లను విద్యుత్ దీపాలు, మామిడాకు లు, అరటి బోదెలు, పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీసీ తారాముల కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. అంజ నేయస్వామి దేవాలయాల్లో కూడా సీతారామ కల్యా ణోత్సవాలను నిర్వహించనున్నారు. జిల్లా అంతటా కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించను న్నారు. ఇందుకోసం భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. పల్లెలు.. పట్టణాల్లో వేడుకల కోసం ఏర్పాటు చేసిన పం దిళ్లు, రామాలయాలు భక్తిపారవశ్యంతో మారుమోగిపో తున్నాయి. గుంటూరు, బాపట్ల, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో నవమి వేడుకలను వైభవంగా నిర్వహించేం దుకు భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. సీతారాముల కల్యాణానికి మహిళలు తలంబ్రాలు సిద్ధం చేశారు.

తెనాలిలో అంగరంగ వైభవంగా..

అపర భద్రాద్రిగా వినతికెక్కిన తెనాలిలో వైభవంగా నవమి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. పట్టణంలోని మెయిన్ రోడ్డు మొత్తం గాడిబావి సెంటర్ నుంచి గాంధీ చౌక్ వరకు చలువ పందిళ్లతో తీర్చిదిద్దారు. గాడిబావి సెంటర్‌లోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆల యాన్ని కల్యాణం కోసం ముస్తాబు చేశారు. 1919లో బ్రిటీష్ ప్రభుత్వం నవమి పూజలకు అంగీకరించకపోవ డంతో గ్రామస్తులంతా కలిసి రాత్రికి రాత్రి చిన్న ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దీంతో దొంగరాముని గు డిగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. భద్రాచలంలో ఉన్న విధంగా ఇక్కడ శ్రీసీతారామ చంద్రులు ఒకేశిలపై ఉండటం విశేషం. క్రమేణా ఆలయాన్ని అభివృద్ధి చేసి ప్రతిఏటా ఉగాది నుంచి నవమి వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 92 ఏళ్లగా ఈ మందిరంలో ఉత్సవాలు చేస్తున్నారు. ఇక పట్టణంలోని పలు రా మాలయాల వద్ద చ లువ పందిళ్లు వేసి కమిటీల ఆధ్వర్యంలో శ్రీసీతారాము ల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేశారు.


తెనాలి హనుమాన్‌చౌక్‌లోని సీతారామ మందిరం

టార్గెట్ గొట్టిపాటి

- అద్దంకి ఎమ్మెల్యేపై గురిపెట్టిన వైసీపీ
- రవికుమార్ లక్ష్యంగా అనుచరుడి ఇంట్లో తనిఖీలు

- వైవీ స్వగ్రామంలో అర్ధరాత్రి పోలీసుల హడావుడి
- పోలీసు బలగాలతో హడావిడి..
- కార్యకర్తలకు బెదిరింపులు
- దొరికింది రూ.3.44 లక్షలు, బలవంతంగా సంతకం చేయించిన వైనం
- మూడు రోజుల క్రితం రవికుమార్ సమక్షంలో టీడీపీలో పలువురు చేరిక

(ఆంధ్రజ్యోతి, బాపట్ల)

అద్దంకి ఎమ్మెల్యే, టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ లక్ష్యంగా అధికార వైసీపీ దూరగతాలకు మరో సారి తెరలేపింది. రవికుమార్ వ్యాపార లావాదేవీలు స్తంభిం పజేసిన జగన్ ప్రభుత్వం తాజాగా ఎన్నికల్లో ఆయన అనుచ రులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడింది. మేదరమెట్లకు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త బోయపాటి శివశంకర్ ఇంటిపై అర్ధరాత్రి భారీసంఖ్యలో పోలీసుల దాడి చేసి హడావుడి చేయడమే ఇందుకు నిదర్శనం. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఇది జరి గింది. ఎమ్మెల్యే రవికుమార్ లక్ష్యంగా అధికార పార్టీ అగ్ర నేతల ఆదేశాలతోనే ఈ హడావుడి జరిగి ఉండవచ్చని పలు వురు భావిస్తున్నారు. మూడుసార్లు గెలుపొందిన గొట్టిపాటి రవికుమార్ 2015లో టీడీపీలో చేరి గత ఎన్నికల్లో టీడీపీ తరపున గెలుపొందారు. ఆయన్ను వైసీపీలో చేర్చుకునేందుకు విశ్వప్రయత్నం చేశారు. అందుకు రవికుమార్ ససేమిరా అనడంతో వెంటాడి వేధించి ఆయన గ్రానైట్ క్వారీలతో పాటు ఫ్యాక్టరీలను మూతవేయించారు. నాలుగేళ్లుగా వ్యాపారం దెబ్బ తిన్నా ఆయన బెదరకుండా ఈ ఎన్నికల్లో టీడీపీ పక్షాన రం గంలోకి దిగారు. రాజ్యసభ సభ్యుడు వైవీ సొంత నియోజక వర్గం అద్దంకి. ఈ క్రమంలో ఆయన సిఫార్సుతో రవికు మార్‌పై పోటీకి పల్నాడు జిల్లా నుంచి ఓ నేతను దిగుమతి చేసుకుని రంగంలోకి దింపారు. అయితే గత కొన్ని రోజులుగా వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరే నాయకుల పరంపర కొనసాగుతుంది. మాజీ ఎమ్మెల్యే గరటయ్య ఆయన కుమా రుడు అద్దంకి వైసీపీ ఇన్‌చార్జిగా పనిచేసిన చైతన్య ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరారు. పరిస్థితి గమనించి వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డి ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలో అధికారాన్ని అడ్డుపెట్టి బెదిరించి పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైసీపీ నేతలు భావించారు.

పోలీసుల బరితెగింపు

నియోజకవర్గంలో కీలకగ్రామాల్లో ఒకటైన మేదరమెట్ల వైవీ సుబ్బారెడ్డి స్వగ్రామం. ఇటీవల ఆ గ్రామంలో వైసీపీ నాయకులతో పాటు వివిధ వర్గాల వారు టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన పలువురు ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటికి మద్దతు ప్రకటించారు. ఇది వైసీపీ నాయకత్వంలో వణుకు పుట్టించింది. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత పోలీసులు పెద్దసంఖ్యలో శివశంకర్ ఇంటిని చుట్టుముట్టారు. చీరాల డీఎస్పీ ప్రసాదు ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు సుమారు పదిమంది ఎస్ఐలు పెద్దసంఖ్యలో పోలీసులు ఈ దాడిలో పాల్గొన్నారు. నిద్రిస్తున్న శివశంకర్ కుటుంబీకులను లేపి సుమారు నాలుగు గంటల పాటు ఇల్లంతా సోదా చేశారు. చిరు వ్యాపారి అయిన శివశంకర్ ఇంట్లో కేవలం రూ.3.44 లక్షలు మాత్రమే దొరికాయి. ఆ డబ్బులకు సంబంధించి ఆధారాలను శివశంకర్ చూపించారు. తన కుమార్తెను ఇంజనీరింగ్‌లో చేర్చేం దుకు కొంత డబ్బు ఉంచుకున్నట్లు తెలిపారు. అయినా పోలీసుల వాటిని పరిగణలోకి తీసుకోకుండా డబ్బును అక్రమంగా నిల్వ ఉంటే పట్టుకున్నట్లుగా సంతకం చేయమని బలవంతం చేసినట్లు తెలిసింది. నియోజక వర్గంలో టీడీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసే లక్ష్యంతోనే వైసీపీ అగ్రనేతల సూచనలతో ఈ వ్యవహారం సాగినట్లు టీడీపీ నాయకులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై చట్టపరంగా తాడోపేడో తేల్చుకునేందుకు టీడీపీ సిద్ధమవుతుంది.

పింఛన్లతో.. సరి

మాది సంక్షేమ ప్రభుత్వం.. దేశంలో మరెవ్వరూ సంక్షేమంలో మాతో పోటీ పడలేరు.. అని చెప్పుకుంటూ వస్తోన్న పాలకులు సామాజిక పింఛన్ల పంపిణీ తో సరిపెడుతున్నారు. మిగిలిన పథకా లకు బటన్లు నొక్క డానికే పరిమితమవు తున్నారు. ఎన్నికల ఏ డాదిలో హడావుడిగా పలు పథకాలకు బట న్లు నొక్కి సరి పెట్టారు. ఆసరా, చేయూత, విద్యా దీవెన తదితర పథకాలకి సంబం ధించిన నగదు విడుదల చేయకుండా పాల కులు పట్టించుకోలేదు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నగదు ఖాతాదారుల్లో పడక పోవడంతో లబ్ధిదారుల్లో బ్యాంకు ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా రు. వివిధ పథకాలను వాయి దాలు వేస్తూ వచ్చిన ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు హడా వుడిగా బటన్లు నొక్కిందే కాని నగదు విడుదల చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని సమాచారం.



గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి)

- ఎన్నికల నోటిఫికేషన్‌కు 4 నెలల ముందు బటన్ నొక్కినా ఆసరా అందలేదు.
- నోటిఫికేషన్‌కు 45 రోజుల ముందు ప్రారంభించిన విద్యాదీవెన విడుదల కాలేదు.
- నోటిఫికేషన్‌కు నెలన్నర క్రితం బటన్ నొక్కిన చేయూత ఊసేలేదు.



- అమలుకాని మిగిలిన పథకాలు
- బటన్లు నొక్కినా ఖాతాల్లో పడని నగదు
- ఆసరా, చేయూత, విద్యాదీవెన లబ్ధిదారుల నిరీక్షణ
- మూడు జిల్లాల్లో 10 లక్షల మంది ఎదురుచూపులు

ఈ పథకాల గురించి పట్టించుకోని పాలకులు పింఛన్లతో సరిపెడుతున్నారు. నాలుగు నెలలుగా పింఛన్లు మాత్రం ఠంచన్‌గా అందజేస్తూ మిగిలిన పథకాలకు సంబంధించి బటన్లు నొక్కేందుకే పరిమితమవుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ బటన్లు నొక్కి నెలలు గడుస్తున్నా ఆయా పథకాల లబ్ధిదారులకు ఇప్పటి వరకు కూడా నగదు అందలేదు. అదే పింఛన్లను ప్రతీ నెల పంపిణీ చేస్తున్న పాలకులు బటన్లు నొక్కిన పథకాలకు సంబంధించిన లబ్ధి గురించి మాత్రం నోరు మెదపడటంలేదు.ఆసరా, విద్యాదీవెన, చేయూత పథకాల లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అదేమంటే ముఖ్యమంత్రి బటన్లు నొక్కారు కదా.. త్వరలో ఖాతాల్లో నగదు జమ అవుతుందంటూ అధికారులు కాలక్షేపం చేస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ నెలలో వలంటీర్లతో పింఛన్ల పంపిణీ నిలిచిపోగా అందుకు కారణం ప్రతిపక్షాలు అని ఆరోపించింది. అయితే నాలుగు నెలలుగా వివిధ పథకాల నగదు లబ్ధిదారుల ఖా తాల్లో జమ కాకపోవడానికి కారణం ఎవరో ప్రభు త్వ పెద్దలే చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అడ్రస్ లేని ఆసరా..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అర్హత పొం దిన మహిళలు 7 లక్షల మంది ఉన్నారు. వారి కి ప్రభుత్వం నాలుగు దఫాలుగా 2,800 కోట్ల రూపాయలు రుణమాఫీ కింద నగదు చెల్లిం చాలి. వాయిదాల పద్ధతిలో నాలుగేళ్లలో మూ డు సార్లు మాత్రమే నిధులు విడుదల చేసిన ప్రభుత్వం నాలుగో దఫా కింద ఈ ఏడాది జనవరి 23న ముఖ్యమంత్రి బటన్ నొక్కా రు. నాలుగో విడతలో రూ.700 కోట్లు రుణ మాఫీ జరగాలి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ). పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2 లక్షల 86వేల మందికి 246 కోట్ల రూపాయలు, పల్నాడు జిల్లా లో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ.190 కోట్ల రూపా యలు, బాపట్ల జి ల్లాలో 30,604 గ్రూపులకు చెందిన మూడు లక్షల మందికి రూ.263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణ మాఫీ జరగాలి. కానీ ఈ రోజు వరకూ లబ్ధిదారు లకు పూర్తి స్థాయిలో నగదు అం దలేదు. బటన్ నొక్కి నాలుగు నెలలు పూర్తయినా ఇప్పటికీ లబ్ధిదారుల్లో అత్యధికులకు ఆసరా రుణమాఫీ డబ్బులు పడలేదు. అక్కడక్కడా అరకొరగా ఆసరా డబ్బు పడినా, ఆ తర్వాత ఆగిపోయింది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఆ ఊసే లేకుండా పోయిం ది. కానీ లబ్ధిదారులు ప్రతి రోజూ బ్యాంకులకు వెళ్లి నిరాశగా వెనుతిరుగుతున్నారు.

చేయూతలో జాప్యం

చేయూత పథకం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న డ్వాక్రా మహిళలకు 4 విడతల్లో రూ.75 వేలు ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2 లక్షల 70 వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించింది. వారందరికీ నాలుగో విడత చేయూ త కింద రూ.425 కోట్లు అందాలి. మార్చి 7న ముఖ్య మం త్రి జగన్మోహన్‌రెడ్డి ఈ పథకానికి సంబంధించి బటన్ నొక్కారు. కానీ ఈరోజు వర కూ చాలా మందికి చేయూత దక్క లేదు. దాదాపు మూడో వంతు మందికి నగ దు అంద లే దని తెలు స్తోంది. కాగా అధికారులు మా త్రం అందరికీ అందిం దని చెప్పి చేతులు దులి పేసుకుంటున్నారు. పథకా నికి సంబంధించి బడ్జెట్ కేటా యింపులు కూడా లేవని వార్తలు వస్తున్నా అధికారులు మాత్రం ఇచ్చేశా మని చెప్పడం విడ్డూరంగా ఉంది. కానీ లబ్ధిదారులు రెండు నెలలుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.



ఊసేలేని విద్యాదీవెన

మార్చి నెల 1న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన మూ డో విడత పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని 35 వేల మంది విద్యార్థులకు రూ.41 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు కింద విడుదల కావాలి. ముఖ్యమంత్రి ఈ పథకానికి సంబం ధించి బటన్ నొక్కి 45 రోజులైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలుస్తోంది.

పింఛన్లపై విషం

ఎన్నికల కోడ్ నేపథ్యంలో వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో వైసీపీ పాలకులు పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయకుండా విష ప్రచారం చేయడానికే పరిమితమయ్యారు. పైగా పింఛన్ల పంపిణీ జాప్యానికి ప్రతిపక్షాలే కారణమని ప్రకటనలతో సరిపెట్టారు. అయితే తమ అస్మదీయ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి హడావుడిగా 13 వేల కోట్లు విడుదల చేసి, పింఛన్ల పంపిణీకి ఒక్క రూపాయి కూడా లేకుండా ఖజానాను ఖాళీ చేసిన ప్రభుత్వం, ఆ విషయాన్ని మధ్య పెట్టి లబ్ధిదారులను వంచించేందకు పూనుకుంది. పింఛన్లు ఆగిపోవడానికి కారణం ప్రతిపక్షా లేనంటూ వారిపై నెపం మోపి తాను చేతులు దులుపుకుంది. కాగా ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఒక్క పింఛన్లే కాదు, ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కినా ఏ పథకమూ ఈ రోజు వరకూ సక్రమంగా అమలు జరగ లేదు. ఎన్నికల షెడ్యూల్ రాకకు ముందు హడావుడిగా నొక్కిన బటన్లతో లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా పడలేదు. అందుకు కారణం ప్రభుత్వం ఖజా నాను ఖాళీ చేయడమేనని సమాచారం. ప్రజలు, ప్రతి పక్షాల నుంచి ఒత్తిడి రావడం, సరిగ్గా అదే సమయంలో ఆర్బీఐ నుంచి అప్పు పుట్టడంతో అప్పటికప్పుడు నగదు జమ చేసి పింఛన్ల పంపిణీకి పూనుకున్నారు. సచివా లయ ఉద్యోగులతో ఇంటింటికీ వెళ్లి పంచే అవకాశ మున్నా అవ్వా, తాతలు, మహిళలను నడిఎండలో గం టల కొద్దీ నిలబెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడారు.

నామినేషన్లకు.. ఏర్పాట్లు పూర్తి

- ఆర్వో కార్యాలయాల వద్ద సీసీ కెమెరాల నిఘా
- ఇప్పటి వరకు రూ.2.72 కోట్ల మద్యం, నగదు, కానుకల సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, ఏప్రిల్ 16: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నా యకులతో మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. ఈ స మావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించిన ఆర్‌వో కార్యాలయాన్ని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసెంబ్లీ స్థానాలకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఆర్‌వో కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. లోక్‌సభ స్థానానికి సెక్యూరిటీ డిపాజిట్ రూ.25 వేలు, అసెంబ్లీ అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీగా డిపాజిట్ చేయాలన్నారు. ఎస్సీలకు రిజర్వు చేసిన స్థానాల్లో సెక్యూరిటీ డిపాజిట్ 50 శాతం మాత్రమేనని అభ్యర్థులు గమనించాలన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు నామినేషన్ వేయడానికి ఆర్‌వోల వద్దకు వచ్చే అభ్యర్థి తనతోపాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు అభ్యర్థులు నామి నేషన్ దాఖలు చేయవచ్చన్నారు. నామినేషన్ సమయంలో ఆర్‌వో కార్యాలయం వద్ద వీడియోలు, సీసీ కెమెరాల నిఘా ఉంటుంద న్నారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి తనను బలపరిచే అభ్యర్థి పేరు ఓటరు జాబితాలో ఉందో లేదా పరిశీలించుకోవాలన్నా రు. నామినేషన్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేసుకోవడానికి కలెక్టరేట్‌లోని డీఆర్‌వోను సంప్రదించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ తదుపరి అభ్యర్థులు ఏజెంట్ల ను నియమించు కోవచ్చని తెలిపారు.


నాయకులతో సమావేశమైన జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా

సరిహద్దుల్లో 24 గంటలు నిఘా

జిల్లా సరిహద్దుల్లో 24 గంటలపాటు నిరంతరం నిఘా వ్య వస్థను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 54 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు పని చేస్తున్నాయని, వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. 12 చెక్‌పోస్టుల వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్‌లు గురువారం నుంచి పనిచేస్తాయ న్నారు. కోడ్ నాటి నుంచి ఇప్పటి వరకు నగదు, మద్యం, వెండి, బంగారం, ఇతర కానుకలను సీజ్ చేయ గా వాటి విలువ రూ.2.72 కోట్లన్నారు. ఎన్నికల నోటిఫి కేషన్ వచ్చినప్పటి నుంచి జిల్లాలో ప్రవర్తనా నియమావళి పగ డ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీ-విజిల్‌లో నమోదైన 270 ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకు న్నామన్నారు. కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగులు, వలంటీర్లపై చర్యలు తీసుకున్నామన్నారు. ఎంసీసీ కింద నాలుగు కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ సమావే శంలో డీఆర్వో సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, మల్లేశ్వరి, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, వైసీపీ, టీడీపీ నాయకులు రామకృష్ణ, దోనేపూడి రవి, శరత్, ఇన గలూరి మాల్యాద్రి, ఫరీద్‌మ స్తాన్, బీఎస్పీ జిల్లా అధ్య క్షుడు కాగిత కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీలో మెరిశారు


- సీఆర్డీఏలో గ్రూప్-1 అధికారి వినీషాకు 821 ర్యాంకు
- అద్దంకి యువకుడు రాహుల్‌కు 873వ ర్యాంక్
- కోచింగ్ లేకుండా, మొదటి ప్రయత్నంలోనే ర్యాంకులు

గుంటూరు సిటీ, అద్దంకిటౌన్, ఏప్రిల్ 16: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) మంగళ వారం విడుదల చేసిన ఫలితాల్లో గుంటూరు, బాపట్ల జిల్లా పరిధిలో ఇద్దరు ఉత్తమ ర్యాంకులు సాధించారు. గుంటూరు తాడేపల్లిలో నివాసం ఉంటున్న సీఆర్‌డీఏలో మున్సిపల్ కమిషనర్ హోదాలో పని చేస్తున్న గ్రూప్-1 అధికారి వినీషా 821వ ర్యాంకు, అద్దంకిలోని శ్రీనగర్‌కి చెం దిన జగన్నాథం రాహుల్ 873వ ర్యాంక్ సాధించారు. వీరిద్దరూ ఎటువంటి కోచింగ్ లేకుండా, మొదటి ప్రయత్నంలోనే ర్యాంకులు సాధించడం విశేషం. ఉత్తమ ర్యాంకులు సాధించిన వినీషా, రాహుల్‌ను కుటుంబసభ్యులు, బంధువులు అభినందనలతో ముంచెత్తారు.

- సీఆర్డీఏలో మున్సిపల్ కమిషనర్ హోదాలో విధులు నిర్వహిస్తున్న బడబాగ్ని వినీషా మంగళవారం ప్రకటించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో 821వ ర్యాంక్ సాధించారు.
- వినీషా గ్రూపు-1లో విజయం సాధించి మున్సిపల్ కమిషనర్ హోదాలో సీఆర్‌డీఏలో పని చేస్తున్నారు. వినీషా తల్లి విజయభారతి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్‌లో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. తాడేపల్లిలో నివాసం ఉంటున్న వినీషా పాఠశాల విద్య నెల్లూరు నారాయణ విద్యాసంస్థల్లో జరిగింది. ఈమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించారు. మద్రాసులో ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లారు. ఆ తర్వాత ఇక్కడికి వచ్చి 2023లో జరిగిన గ్రూపు -1లో ఎంపికై సీఆర్డీఏలో మున్సిపల్ కమిషనర్ హోదాలో పనిచేస్తున్నారు.

- జగన్నాథం రాహుల్ తల్లిదండ్రులు బాబూరావు, ప్రభావతి ఇద్దరూ ప్రభు త్వ ఉపాధ్యాయులే. వీరికి ముగ్గురు పిల్లలు కాగా వారిలో మొదటి కుమా రుడు రాహుల్. 1 నుంచి 5 వరకు అద్దంకిలోని సె యింట్ జోసెఫ్ స్కూల్‌లో, 6, 7 తరగతులు భాష్యం స్కూల్‌లో, 8 నుంచి 10వ తరగతి వరకు గుంటూరు భాష్యం స్కూల్‌లో చదివారు. విజయవాడ శ్రీచైతన్యలో ఇంటర్, ఐఐటీ మద్రాస్‌లో బీటెక్ చదివారు. మొదటి ప్రయత్నం లోనే ర్యాంకు సాధించిన రాహుల్‌కు, వారి తల్లిదండ్రులకు మాదిగ ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ కందుల గంగాధర్, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యా యులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.


బడబాగ్ని వినీషా


జగన్నాథం రాహుల్

దిక్సూచి DIKSUCHI

మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్



హైదరాబాద్‌లోని దక్కన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్(డీఎస్ఎం-ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాల)- మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. దీనికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. వీటిలో 42 సీట్లను ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా, మిగిలిన 18 సీట్లను మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీ చేస్తారు. ఎంట్రెన్స్ టెస్ట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. దరఖాస్తుతో పాటు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల పత్రాలను జతచేయాలి.

ప్రోగ్రామ్ వివరాలు: కోర్సులో భాగంగా క్లాస్ రూమ్ లెక్చర్స్, ఆన్‌లైన్ లెక్చర్స్, గెస్ట్ లెక్చర్స్, హాస్పిటల్ విజిట్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు, ఇంటర్న్‌షిప్, డిజర్టేషన్ వర్క్, ఇతర రాష్ట్రాల్లోని హాస్పిటల్స్‌కు స్టడీ టూర్స్ ఉంటాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. సమ్మర్ ఇంటర్న్‌షిప్ వ్యవధి ఎనిమిది వారాలు ఉంటుంది. ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేయకుండా రెండో ఏడాది కోర్సులోకి అనుమతించరు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. చివరి సంవత్సర పరీక్షలు రాసి ఫలితాల కోసం చూస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డాక్టర్స్, పారా మెడికల్ ప్రొఫెషనల్స్‌కు ప్రాధాన్యం ఉంటుంది.

ఎంట్రెన్స్ టెస్ట్: పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్ అండ్ యూసేజ్, హెల్త్ అండ్ హాస్పిటల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ అంశాల నుంచి ఒక్కోదానిలో 20 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. అభ్యర్థులు సమాధానాలను ఓఎంఆర్ పత్రం మీద హెచ్‌బీ పెన్సిల్‌తో గుర్తించాలి. పరీక్ష సమయం గంటన్నర. ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే కనీసం 25 శాతం మార్కులు రావాలి.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1500; దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** మే 30
- **ఎంట్రెన్స్ టెస్ట్‌కు సంబంధించిన ఫ్రీ కోచింగ్ క్లాసెస్:** జూన్ 25 నుంచి 29 వరకు
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూన్ 30
- **ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల:** జూలై 10
- **వెబ్‌సైట్:** www.dshm.co.in, www.osmania.ac.in

డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎంటెక్

పుణెలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ(డీఐఏటీ)- ఫుల్ టైమ్ ఎంటెక్ (సెల్ఫ్ ఫైనాన్స్‌డ్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. రాత పరీక్ష ద్వారా రెండు ఫేజ్‌లలో అడ్మిషన్స్ ఇస్తారు. ఇంకా సీట్లు మిగిలిన పక్షంలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తారు.

విభాగాలు - స్పెషలైజేషన్‌లు

- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్
- ఏరోస్పేస్ ఇంజనీరింగ్ - గైడెడ్ మిసైల్స్, యూఏవీ
- మెకానికల్ ఇంజనీరింగ్ - మెరైన్, ఆర్మమెంట్ అండ్ కంబాట్ వెహికిల్స్, మెకానికల్ సిస్టం డిజైన్
- ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -రాడార్ అండ్ కమ్యూనికేషన్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్, వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్
- రోబోటిక్స్ - ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్
- ఇతర విభాగాలు: సెన్సార్ టెక్నాలజీ, మోడలింగ్ అండ్ సిములేషన్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, డేటా సైన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీ.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్ లేదా మాస్టర్స్ డిగ్రీ(ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్/అప్లయిడ్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్ సైన్స్/ఫొటోనిక్స్/మెటీరియల్ సైన్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ సైన్స్/నానో సైన్స్ అండ్ టెక్నాలజీ/అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ఇంజనీరింగ్ ఫిజిక్స్/రేడియో ఫిజిక్స్-ఎలక్ట్రానిక్స్/రిమోట్ సెన్సింగ్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/మేథమెటిక్స్/కెమిస్ట్రీ/ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/స్టాటిస్టిక్స్) లేదా ఎంసీఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి.

రాత పరీక్ష: పరీక్షని ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. సంబంధిత స్పెషలైజేషన్ నుంచి 60 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష సమయం గంట.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.600; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200

ఫేజ్-1:

- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 18

ఫేజ్-2:

- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఏప్రిల్ 19
- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **ఈ-మెయిల్:** mtech-admissions@diat.ac.in
- **వెబ్‌సైట్:** www.diat.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/NXB0Dazలో చదవండి.

ఆర్ఐఈఐలో డిప్లొమా, పీజీ డిప్లొమా

బెంగళూరులోని రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్, సౌత్ ఇండియా(ఆర్ఐఈఎస్ఐ)- దూరవిద్యా విధానంలో నిర్వహిస్తున్న 'డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్(డీఐఈసీ)', 'పీజీ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్(పీజీడీఈఎల్‌టీ)' ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్‌లు విడుదల చేసింది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది.

డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్(డీఐఈసీ)

అభ్యర్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ఒకాబులరీ, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ స్కిల్స్ పెంపొందించేలా ప్రోగ్రామ్‌ను రూపొందించారు. ప్రోగ్రామ్‌లో భాగంగా ఫ్లూయెన్సీ, అక్యూరసీ, డిస్కోర్స్ మేనేజ్‌మెంట్ మాడ్యూల్స్‌తోపాటు ఒక ఆప్షనల్ మాడ్యూల్(ఇంగ్లీష్ లాంగ్వేజ్ పెడగాగి/ఇంగ్లీష్ ఫర్ బిజినెస్/ఇంగ్లీష్ ఫర్ మీడియా)కూడా ఉంటుంది. ప్రోగ్రామ్ మొత్తమ్మీద రెండు కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. మొదటిది రెండు రోజుల ప్రోగ్రామ్. దీనిని 2024 అక్టోబరులో ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. రెండోది 18 రోజుల ప్రోగ్రామ్. దీనిని 2025 ఏప్రిల్/మేలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఏ గ్రూపుతోనైనా ఇంటర్/పన్నెండో తరగతి/పీయూసీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.4,000.

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (పీజీడీఈఎల్‌టీ)

ఈ ప్రోగ్రామ్‌లో ప్రొఫిషియెన్సీ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, కోర్ ట్రెయినర్ - స్కిల్స్ - స్ట్రాటజీస్ - టెక్నిక్స్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు. లిజెనింగ్ అండ్ స్పీకింగ్, రీడింగ్, రైటింగ్, లాంగ్వేజ్ వర్క్, మెథడ్స్ అండ్ మెటీరియల్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, టీచర్ డెవలప్‌మెంట్, టీచింగ్ ప్రాక్టీస్ అంశాలు కూడా ఉంటాయి. ఆరు బుక్‌లెట్స్‌తో కూడిన లెర్నింగ్ మెటీరియల్ ఇస్తారు. వీటికి సంబంధించిన అసైన్‌మెంట్ వర్క్‌లు పూర్తిచేయాలి. ఈ ప్రోగ్రామ్‌లో కూడా రెండు కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. మొదటిది మూడు రోజుల ప్రోగ్రామ్. దీనిని 2024 అక్టోబరులో ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. రెండోది 22 రోజుల ప్రోగ్రామ్. దీనిని 2025 ఏప్రిల్/మేలో ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. కనీసం 80 శాతం అటెండెన్స్ తప్పనిసరి. ఈ ప్రోగ్రామ్‌ని గరిష్ఠంగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్ ఫీజు రూ.10,000.

- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **దరఖాస్తుకు జత చేయాల్సిన పత్రాలు:** పదోతరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్‌లు; ఆధార్ కార్డ్, రెండు ఫొటోలు.
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** జూన్ 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.riesi.ac.in

SCHOLARSHIP ALERT

Kotak Suraksha Scholarship Program

Description: Kotak Securities Limited (KSL) invites applications from students studying in Classes 9 to 12 or pursuing general/professional graduation.


Eligibility: Open to PwD applicants currently studying in Classes 9 to 12 or pursuing general/professional graduation in India. Applicants must have secured at least 55% marks in their previous academic year. PAN India applicants are eligible. Annual family income of the applicants must not exceed INR 3,20,000.

Prizes & Rewards: Scholarship up to INR 1,00,000 per year

Last Date to Apply: 30-04-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/KSSP1



IET India Scholarship Award 2024

Description: The Institution of Engineering and Technology (IET) is inviting applications from undergraduate engineering students to sharpen their creativity, innovation, leadership, and excellence. The scholarship aims to recognise and nurture future engineering leaders in India.

Eligibility: Open for students studying in the 1st, 2nd, 3rd, or 4th year of a full-time regular undergraduate engineering program (in any field) at an AICTE/UGC-approved institution. The scholarship is also open for lateral entry students who join a B.Tech. program in the 2nd year. They must have cleared all regular credit courses in a single attempt. Applicants must have scored at least 60% in aggregate or an equivalent CGPA of at least six on a 10-point scale in the semesters cleared so far.

Prizes & Rewards: Scholarships worth INR 10,00,000

Last Date to Apply: 31-05-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/IET4

Global Scholarship Program AIS 2024

Description: Global Scholarship Program AIS 2024 is an opportunity offered by AIS Technolabs Pvt. Ltd. to undergraduate and post-graduate students. The main objective of this scholarship programme is to provide financial support and leadership opportunities to students in their preferred subjects.

Eligibility: Open for citizens of India or any country/ region. Applicants must have completed secondary school/high school education. Students must have applied for an undergraduate/postgraduate course in any subject from an accredited college/ institution/ university in the world. Candidates must have completed at least one term in the respective course and should not be a college dropout.

Prizes & Rewards: An annual scholarship up to two years and other benefits

Last Date to Apply: 15-05-2024

Application mode: via email only at - sunnyc@aistechnolabs.com

Short Url: www.b4s.in/aj/GSPA6

buddy4study.com

ఆర్‌పీఎఫ్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు

మొత్తం ఖాళీలు: 4,660

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్)/రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్(ఆర్‌పీఎస్ఎఫ్)లో కింద పేర్కొన్న ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆర్ఆర్‌బీ రీజియన్లు: అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్మూ అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

- కానిస్టేబుల్: 4,208
- సబ్ ఇన్‌స్పెక్టర్: 452

అర్హత: కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్ఐ ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

వయోపరిమితి: 2024 జూలై 1 నాటికి కానిస్టేబుల్ పోస్టులకు 18-28 ఏళ్ల మధ్య, ఎస్ఐ పోస్టులకు 20-28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రారంభ వేతనం: నెలకు ఎస్ఐ పోస్టులకు రూ.35,400; కానిస్టేబుల్ పోస్టులకు రూ.21,700.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు, దరఖాస్తునకు చివరి తేదీ: మే 14

వెబ్‌సైట్: https://rpf.indianrailways.gov.in/RPF/

నవ్య | చిత్రజ్యోతి

త్వరలోనే సెట్స్‌పైకి అఖండ-2



'సింహ', 'లెజెండ్', 'అఖండ' సినిమాలతో బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబో హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించే వీరి కలయికలో మరో చిత్రం ఎప్పుడెప్పుడా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయమై బోయపాటి శ్రీను మీడియాతో మాట్లాడారు. 'అఖండ'కు సీక్వెల్ ఎప్పుడని నన్ను ఎంతో మంది అడుగుతున్నారు. ప్రస్తుతం ఎటుచూసినా ఎన్నికల హడావుడే కనిపిస్తోంది. కాబట్టి ఎన్నికలు ముగిశాక ఈ సీక్వెల్‌పై అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. వీలైనంత త్వరలో ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్తాం. 'అఖండ'లో పసిబిడ్డ, ప్రకృతి, పరమాత్మ అంశాలను చూపించాం. 'అఖండ-2'లోనూ సమాజానికి అవసరమైన మంచి సందేశాన్ని చూపించబోతున్నాం. దైవత్వం మనందరిలో ఒక భాగం. ఈ విషయాన్ని తెరపైకి తీసుకు వస్తే ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది" అని చెప్పారు.

టాలీవుడ్‌లోకి అక్షయ్ కుమార్



బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక తెలుగు చిత్రంలో నటించడం ఆయనకు ఇదే మొదటిసారి. ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొనడానికి హైదరాబాద్‌కు వచ్చిన అక్షయ్‌కు డాక్టర్ మోహన్‌బాబు, విష్ణు స్వాగతం పలికారు. భారీ అంచనాలతో, నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే న్యూజిలాండ్‌లో రెండు భారీ షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో అక్షయ్‌కుమార్ పాల్గొనే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రంలో మోహన్‌లాల్, ప్రభాస్, శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపుదిద్దుకుంటున్న 'కన్నప్ప' చిత్రానికి ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. కన్నప్ప కథను అందరికీ తెలిసే విధంగా ఇటీవల కామిక్ బుక్స్‌ను విడుదల చేయగా, వాటికి మంచి స్పందన వచ్చింది.

కన్నడ నటుడు ద్వారకేశ్ కన్నుమూత



ప్రముఖ కన్నడ నటుడు ద్వారకేశ్ (81) కన్నుమూశారు. వయోసహజ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ద్వారకేశ్ మంగళవారం ఉదయం తన నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు బంగ్లీ షామారావు ద్వారకానాథ్. అయితే 'ద్వారకేశ్' గా చిత్ర పరిశ్రమలో ఆయన సుపరిచితులు. ఆయన 1964లో 'వీరసంకల్ప' ద్వారా సినీరంగంలో ప్రవేశించారు. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ సహా ఎందరో ప్రముఖ నటులతో ఆరు దశాబ్దాలపాటు కలసి నటించారు. హాస్యంతోపాటు విభిన్నమైన పాత్రల్లో రాణించారు. 15 సినిమాలకు దర్శకత్వం వహించడమే కాకుండా 50 సినిమాలు నిర్మించారు. ఆయన భార్య అంబుజా సరిగ్గా మూడేళ్లకిందట ఇదే రోజున మృతి చెందారు. ద్వారకేశ్‌కు ఆరుగురు సంతానం. మొదటి భార్యకు ఐదుగురు కుమారులు కాగా రెండో భార్య శైలజకు ఒక కుమారుడు ఉన్నారు. 'నా చిరకాల మిత్రుడిని కోల్పోయాను' అంటూ రజనీకాంత్ ఎక్స్ ఖాతా ద్వారా పేర్కొన్నారు. 'స్వశక్తితో ఎదిగిన గొప్ప నిర్మాత, దర్శకుడు ద్వారకానాథ్. ఆయన జ్ఞాపకాలు నా మదిలో పదిలంగా ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. ద్వారకేశ్ పార్థివదేహాన్ని సినీ, రాజకీయ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. అభిమానుల సందర్శన కోసం రవీంద్రకళాక్షేత్రలో బుధవారం ఆయన పార్థివ దేహాన్ని ఉంచి, ఆ తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

జానపద బాణీలతో యాదమ్మ



బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ థ్రిల్లర్ 'భవనమ్'. సప్తగిరి, ధన్‌రాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్.బి.చౌదరి, వాకాడ అంజన్‌కుమార్, వీరేంద్ర సిర్వి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మంగళవారం ట్రైలర్‌ను, జానపద బాణీలతో సాగే 'యాదమ్మ' పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆర్.బి.చౌదరి మాట్లాడుతూ "దర్శకుడు బాలాచారి ఈ సినిమాను అద్భుతంగా తీశారు. ఇందులో ఉన్న అన్ని పాటలు ఆకట్టుకుంటాయి" అని చెప్పారు. దర్శకుడు బాలాచారి కూరెళ్ల మాట్లాడుతూ "దాదాపు 20ఏళ్ల తర్వాత ఈ నిర్మాణ సంస్థతో కలసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరినీ అలరిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.

సినిమా చూస్తూ నవ్వుతూనే ఉంటారు



చైతన్యా రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలు పోషించిన క్రైమ్ కామెడీ 'పారిజాత పర్వం'ఈ నెల 19న విడుదల కానుంది. సోమవారం రాత్రి జరిగిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'రెగ్యులర్ సినిమాలు కాకుండా ఇలాంటి డిఫరెంట్ చిత్రాలు రావాలంటే నిర్మాతలకు గట్స్ ఉండాలి. నేను ఎంజాయ్ చేస్తూ నటించిన సినిమా ఇది' అన్నారు. ఒక పది, పదిహేను నిముషాలు తప్ప మిగతా సినిమా చూస్తూ నవ్వుతూనే ఉంటారని సహ నిర్మాత అనంత్ సాయి చెప్పారు. ఏపీ, తెలంగాణ, కర్నాటక ప్రాంతాల్లో ఈ సినిమాను 125కి పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ చెప్పారు. దర్శకుడు సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ 'కన్ఫ్యూజ్ కిడ్నాప్ డ్రామా ఇది. దానికి ఒక చిన్న థిన్ లైన్ ఉంది. ఆ లైన్ దాటితే ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారు. అందుకే నా మీద నమ్మకం ఉంచి సినిమా తీసిన నిర్మాతలకు ధన్యవాదాలు' అన్నారు. సినిమా బాగా వచ్చిందనీ, థియేటర్లలో ఈ నెల 19న చూడండి అని నిర్మాతలు మహీధర్ రెడ్డి, దేవేష్ చెప్పారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని హీరో చైతన్యా రావు తెలిపారు.

సినిమా నేపథ్యంలో



మణి సాయితేజ, వైదూర్య హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'రుద్రాక్షపురం'. ఆర్.కె.గాంధీ దర్శకత్వం వహించగా, కొండ్రాసి ఉపేందర్ నిర్మించారు. ప్రముఖ నటుడు నాగ మహేశ్, ఫిల్మ్ జర్నలిస్ట్ సురేశ్ కొండేటి, బి.వీరబాబు, అప్పాజీ కీలక పాత్రలు పోషించారు. సినిమా నేపథ్యంలో సాగే 'రుద్రాక్షపురం' చిత్రం ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ చిత్రానికి ఎడిటర్:డి.మల్లి, కెమెరామెన్: నాగేంద్రకుమార్, సంగీతం: ఎం.ఎల్ రాజా, ఘంటాడి కృష్ణ, జయసూర్య బొంపెం. ఈ కార్యక్రమంలో తెలుగు నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, దర్శకనిర్మాత లయన్ సాయివెంకట్, తదితరులు పాల్గొని సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

యాక్షన్ ఊచకోత



విశాల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'రత్నం' ఈ నెల 26న విడుదల కానుంది. హరి దర్శకత్వంలో కార్తికేయన్ సంతానం నిర్మించారు. ఈ సినిమాను సీహెచ్ సతీశ్ కుమార్, కె. రాజ్‌కుమార్ తెలుగులో విడుదల చేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ఏపీ, తమిళనాడు సరిహద్దు గొడవల ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. హీరోయిన్ కోసం హీరో చేసే ఊచకోత మాస్ యాక్షన్ జానర్లు ఇష్టపడే ప్రేక్షకులను అలరిస్తుంది. యాక్షన్‌తో పాటు లవ్ సీన్లకు కూడా సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మంచి రీరికార్డింగ్ ఇచ్చారు.

కొత్త పాయింట్‌తో...



'కేరింత' మూవీ సినిమాలో కామెడీ టైమింగ్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు పార్వతీశం. ఆయన నటించిన లేటెస్ట్ చిత్రం 'మార్కెట్ మహాలక్ష్మి'. ప్రణీకాన్వికా హీరోయిన్‌గా నటించారు. వియస్ ముఖేశ్ దర్శకత్వం వహించగా, అఖిలేశ్ కిలారు నిర్మించారు. ఈ నెల 19న 'మార్కెట్ మహాలక్ష్మి' విడుదలవుతోన్న సందర్భంగా చిత్ర దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. "ఈ సినిమాలో ఆడియెన్స్ ఇప్పటివరకు చూడని ఓ కొత్త పాయింట్‌ను టచ్ చేశాం. ప్యూర్ లవ్ స్టోరీతో వస్తోన్న ఈ సినిమాను కుటుంబసమేతంగా చూసేలా తెరకెక్కించాం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేసే నా ఫ్రెండ్ ఒకరు కూరగాయలు అమ్మే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ సంఘటన స్ఫూర్తితో ఈ సినిమా కథను రాసుకున్నాను" అని చెప్పారు.

జర్నలిస్ట్ మాస్ నంబర్



నారా రోహిత్ హీరోగా నటించిన 'ప్రతినిధి 2' చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కుమార్ రజాబత్తుల, ఆంజనేయులు శ్రీతోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మాతలు. ఈ సినిమా నుంచి 'గల్లా యెత్తి' అనే మాస్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సమాజంలోని మంచి చెడుల గురించి ఆలోచింపజేసే విధంగా కాసర్ల శ్యామ్ ఈ పాట రాశారు. రామ్ మిరియాల పాడారు. మహతి స్వరసాగర్ సంగీత దర్శకుడు. భాను మాస్టర్ కొరియోగ్రఫీలో నారా రోహిత్ ఉత్సాహంగా డాన్స్ చేశారు. ఇందులో ఆయన న్యూస్ రిపోర్టర్ పాత్ర పోషించారు. సిరీ లెల్లా కథానాయిక.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/hxRRNOO లో చదవండి.


బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

మూడు ముక్కలాటతో అటకెక్కిన అభివృద్ధి

● 1582వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 16: వైసీపీ పాలకులు అడ్డగోలు అబద్ధాలతో పాలన చేస్తున్నారని రాజధాని అమరావతికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1582వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేసింది లేదన్నారు. పోలవరం పూర్తి లేదు.. అమరావతి అభివృద్ధి అంగుళం కూడా కదల లేదు.. రాయల సీమకు నీళ్ళిచ్చిన పాపాన పోలేద న్నారు. మూడు ముక్కలాటతో అభివృద్ధిని మూట గట్టి సీఎం జగన్‌రెడ్డి అటకెక్కించాడన్నారు. ఇటువంటి వాళ్లని ప్రజా ప్రతినిధులుగా ఎలా ఎన్నుకుంటారని, ఈ సారి ముమ్మాటికి వైసీపీని ఇంటికి పంపటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాల్లో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి.


ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు


సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ


ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలకు హారతులిచ్చి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

కూటమి గెలుపు.. అభివృద్ధికి మలుపు

● సమస్యలు పరిష్కారం కావాలంటే చంద్రబాబు సీఎం కావాలి
● నామినేషన్‌కు వేలాదిగా వచ్చి ఆశీర్వదించాలన్న ఎంపీ లావు

రాజుపాలెం, ఏప్రిల్ 16: వైసీపీ దుష్టపాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని, త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కూటమి గెలుపు రాష్ట్రాభివృద్ధికి మలుపు కావాలని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మంగళవారం మండలంలోని మొక్కపాడు, రెడ్డిగూడెం, ఆకులగణవరం, బీరవల్లిపాయ, కొత్తూరు, బలిజేపల్లి, ఉప్పలపాడు, ఇనిమెట్ల గ్రామాల్లో సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణతో కలిసి శ్రీకృష్ణదేవరాయలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నాయని, విజయంకోసం ఇప్పటీవరకు మనం చాలా కష్టపడ్డామని, ఇక ఈ తక్కువ రోజుల్లో సమష్టిగా మరింత కష్టపడాల్సి ఉందని పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తాగు, సాగునీటి సమస్య తీరాలని, అలాగే పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని, అలాగే మహిళలు స్వయం ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే ఇవన్నీ సాకారమవుతాయని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రావటంతోనే బీసీ డిక్లరేషన్, అర్హులైన వారికి 2 సెంట్ల ఇళ్ల పట్టాలు, పార్లమెంటు పరిధిలో గ్రామాల్లో అవసరమున్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. రూ.10 లక్షలతో 50 షాదీ ఖానాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. 18వ తేదీన తన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు.

కన్నా మాట్లాడుతూ.. 'నేను మీ మనిషిని, కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించండి, మీకు అండగా ఉండి, అన్ని సమస్యలను పరిష్కరిస్తాను' అని హామీ ఇచ్చారు. రాజుపాలెం మండల ప్రజలతో నాకు ఎంతో అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాలను అభివృద్ధి చేయటమే తన ధ్యేయమన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే, ప్రజలు సంతోషంగా జీవించాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ముందుగా ఆకులగణపవరం గ్రామంలో లావు, కన్నాలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, మహిళలు వారిని గజమాలతో సత్కరించారు. మొక్కపాడు, ఆకుల గణపవరం, రెడ్డిగూడెం, బలిజేపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాలలో లావు, కన్నాలు ప్రత్యేక పూజలుచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, జనసేన మండల అధ్యక్షుడు తోట నరసయ్య సర్పంచ్ కణదం పద్మశ్రీను, నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, కొండ్రకుంట రాంగరావు, పూజల వెంకటకోటయ్య, మర్రి వెంకట్రామిరెడ్డి, సయ్యద్ మాబు, అంకాళ్ల ప్రభుదాసు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనగపూల వెంకయ్య, మండల కాపు సంఘం అధ్యక్షులు పులిబండ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో..

రాజుపాలెం గ్రామంలోని ఓ కల్యాణ మండపంలో ముదిరాజుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లావు శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు అధికారంతో పాటు నిధులు, గౌరవం ఇచ్చిన పార్టీ ఒక్క టీడీపీయేనని అన్నారు. అందుకే బీసీలంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలని ఒక నినాదంగా ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉందని, అందుకే వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, బీసీ డిక్లరేషన్ వంటివి అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ-ఏ ఉన్న రిజర్వేషన్‌ను బీసీ-డీ చేయాలని ముదిరాజులు కోరగా రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన వేంటనే ఈ విషయంపై చంద్రబాబునాయుడు కేంద్రాన్ని సంప్రదించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


కొప్పురావూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న పెమ్మసాని, ధూళిపాళ్ల తదితరులు

అడుగడుగునా జన నీరాజనం

● పెమ్మసాని, ధూళిపాళ్ల రోడ్‌షోకు విశేష స్పందన

పెదకాకాని, ఏప్రిల్ 16: పెదకాకాని మండలం పసుపుమయమైంది. రహదారులు కానరాని విధంగా పూలవర్షం కురిపించింది. భవనం పై అంతస్థులపై నిలబడి మరీ స్వాగతాంజలి పలికింది. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెదకాకాని మండలం కొప్పురావూరు, వెనిగండ్ల, పెదకాకాని ప్రాంతాల్లో పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో కలిసి గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం పర్యటించారు. కొప్పురావూరు నుంచి ప్రారంభించిన రోడ్ షో పెదకాకాని ముగింపు సభ వరకు దిగ్విజయంగా కొనసాగింది. గ్రామ గ్రామాన ప్రజలు ప్రభంజనంలా కదిలి వచ్చారు. స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ పెమ్మసాని, ధూళిపాళ్ల ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. భవనాల పైనుంచి నిలబడ్డ యువత మహిళలు చిన్నారులు పూలవర్షం కురిపిస్తుండగా పెమ్మసాని అభివాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ప్రధాన కూడలికి వచ్చేసరికి ఉన్నట్టుండి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అధికారులను ప్రశ్నించినా సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. దాదాపు అరగంట పాటు విద్యుత్ సరఫరా నిలిచి నిలిచిపోయింది. కాగా అభిమానుల అండ ఉన్న పెమ్మసాని సెల్‌ఫోన్ లైట్ల వెలుగుల మధ్యనే ఆయన తన ప్రచారాన్ని ముందు కొనసాగించారు. అభిమానులు, కార్యకర్తలు చైతన్య రథానికి చుట్టూ రక్షణ కవచంలా నిలబడి ప్రచార కార్యక్రమం ముందుకు సాగడానికి సహకరించారు. 'విద్యుత్ కట్ చేసినంత మాత్రాన మా ప్రయాణం ఆగదు బ్రదర్! ప్రజా విప్లవ కాంతిలో నుంచి ప్రజాయాత్ర చేసుకుంటూ వస్తాను. నేను మీలాగా మద్యం అమ్మానా? మోసం చేశానా? మైనింగ్ తవ్వానా? ఎవరికి భయపడాల్సిన అవసరం నాకు లేదు అని ఆయన స్పష్టం చేశారు. మైనింగ్‌లు తవ్వి అక్రమాలు చేసిన అవినీతి సొమ్ముతో పవన్ కళ్యాణ్‌ను ఈ సోకాల్డ్ నాయకులు ఓడిస్తారట! రాసి పెట్టుకోండి ఇప్పుడే చెప్తున్నాను, బ్రహ్మ కూడా ఈసారి పవన్ కళ్యాణ్ విజయాన్ని ఆపలేరు అని అన్నారు. ఈ వైసీపీ నాయకులకు ఆట మాత్రమే తెలుసు ఏమో! నాకు వేట కూడా తెలుసు. మేము వేటాడటం మొదలుపెడితే మీరు తట్టుకోలేరు అని స్పష్టం చేశారు. అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ స్థానిక సమస్యలైన నీటి సౌలభ్యం, రైల్వే లైన్ తదితర అంశాలపై పెమ్మసాని గారితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ నియోజకవర్గంలో ఒక్కో వ్యక్తికి ఈ వైసీపీ నాయకులు రూ.లక్ష దాకా అప్పు పడ్డారు. మన సొమ్మును దోచుకు వెళ్లి రేపు ఎన్నికల్లో తిరిగి రూ.5 వేలు, రూ.10 వేలు అంటూ ఓట్లు కొనడానికి వస్తారు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేవాలయాలు, మందిరాలకు వెళ్లి మనస్ఫూర్తిగా దండం పెట్టుకునే మనలాంటి భక్తులకు బదులు హుండీలో చేయి పెట్టే దొంగ, దోపిడి నాయకులు మన ప్రాంతంలో ఉన్నారు. 31 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గాన్ని మా కుటుంబం నమ్ముకుని ఉంది. రాజధాని నిర్మాణానికి అడ్డుపడ్డ కరకట్ట కమలహాసన్ ప్రజలను మోసం చేశారు అని ఆరోపించారు. అవినీతి సొమ్ముతో నన్ను నాశనం చేద్దామని ఎన్నో ప్రయత్నాలు చేశారు. మీ దగ్గర అవినీతి సొమ్ము ఉందేమో! నా దగ్గర ప్రజాభిమానం ఉంది. జగన్మోహన్ రెడ్డి అధికారం ఈ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని ఎందుకు అడ్డుకోలేకపోయింది? అది అసమర్థతా? చేతకానితనమా? జగన్మోహన్ రెడ్డి దగ్గర టికెట్ తెచ్చుకోవడం చేతకాని నాయకులు పెదకాకానికి వచ్చి తామున్నామని చెప్పి మాట్లాడటం, ప్రజలను ఇంకా మోసపుచ్చటం సిగ్గుచేటు అన్నారు. అలాంటి నాయకుల మాట వింటే మళ్లీ మోసపోవడానికి సిద్ధపడ్డట్టే. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాగలిగే సత్తా లేని నాయకులు, శివాలయం రోడ్డుని శివాలయం నిధులతోనూ, దర్గా దగ్గరి రోడ్డును దర్గా నిధులతోనూ నిర్మించే స్థితికి చేరారని తీవ్ర స్థాయిలో ఆరోపణ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును టీడీపీ అభ్యర్థులైన ఎంపీగా పెమ్మసాని, ఎమ్మెల్యే తనకు వేసి గెలిపించాలని సందర్భంగా ఆయన కోరారు.

వెనిగండ్ల గ్రామంలో ప్రధానంగా ఉన్న మంచినీటి సమస్యను ఉన్నది లాం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్‌ను తీసుకొని వచ్చి పంట పొలాలకు నీరు అందించాలి అని ప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. మురుగునీరు పోక చాలా ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు అని మీము అధికారంలో రాగానే మురుగునీరు పోయేందుకు సీసీ కాల్వలు కట్టిస్తామని హామీ ఇచ్చినారు. వెనిగండ్ల గ్రామంలో పశువులు పెంపకం ఎక్కువగా ఉన్నది అని వాటికీ ఒక్క మినీ పశువుల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్రానం మార్కండేయ బాబు, ఉగ్గిరాల సీతారామయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వీరేళ్ళ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

పెమ్మసాని గెలుపు- మాదిగల గెలుపు..

పెదకాకాని మండలంలో పర్యటిస్తున్న గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ కూచిపూడి సత్యం మాదిగ మాట్లాడుతూ ఏపీలో అనేక పార్టీలు పాలన సాగించినప్పటికీ మాదిగల వర్గీకరణకు కృషి చేసింది టీడీపీనే అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో టీడీపీకి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు మురికిపూడి హృదయరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకురాలు నంబూరి తబిత మాదిగ, ఎమ్మార్పీఎస్ పొన్నూరు నియోజకవర్గ నాయకులు డేగల బాబు మాదిగ, జాతీయ నాయకురాలు ఆలపాటి కరుణా మాదిగ తదితరులు పాల్గొన్నారు.


పెదకాకానిలో అభిమానుల కోలాహలం మధ్య సాగుతున్న పెమ్మసాని, ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం


వెనిగండ్లలో ఓటర్లకు అభివాదం చేస్తున్న పెమ్మసాని, ధూళిపాళ్ల తదితరులు

నేడు టీడీపీలోకి..
మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని

● డిప్యూటీ మేయర్ గౌస్‌తో పాటు అనుచరవర్గంతో చేరిక
● నేడు కార్యకర్తలతో గుంటూరు నుంచి ఉండవల్లికి భారీ ర్యాలీ


నంబూరు సుభాని

గుంటూరు, ఏప్రిల్ 16: మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత నంబూరు సుభాని ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టీడీపీలోకి చేరుతున్నారు. సుభానితో పాటు ఆయన తనయుడు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ అనుచర వర్గంతో బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. 2004 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నంబూరు సుభాని అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సుభాని తనయుడు షేక్ గౌస్ డిప్యూటీ మేయర్‌గా రెండున్నరేళ్ళు పనిచేశారు. అనంతర పరిణామాల నేపథ్యంలో 2014, 2019 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. అనంతరం ఆ పార్టీ విధి విధానాలు నచ్చకపోవటంతో కొంత కాలంగా ఆ పార్టీకి దూరంగా ఉంటూ తటస్థంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆయనతో సమావేశమయ్యారు. టీడీపీలోకి రావాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దాంతో టీడీపీలో చేరేందుకు సుభాని సుముఖత వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుభానితో పాటు తనయుడు షేక్ గౌస్, పలువురు మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలతో టీడీపీలో చేరనున్నారు.

నేడు గుంటూరు నుంచి అనుచరులతో ర్యాలీగా ఉండవల్లికి...

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేశ్ సమక్షంలో ఆ పార్టీలో చేరేందుకు నంబూరు సుభాని అనుచర వర్గంతో సమాయత్తమయ్యారు. బుధవారం ఉదయం పది గంటలకు బస్టాండ్ సెంటర్ నుంచి ఉండవల్లికి ద్విచక్రవాహనాలు, కార్లతో ర్యాలీగా బయల్దేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తూర్పు నియోజకవర్గంలో అన్ని డివిజన్‌ల నుంచి నాయకులు, కార్యకర్తలతో పాటు అనచరవర్గాన్ని సమీకరిస్తున్నారు.

శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్

● వెయిటింగ్ లిస్టు టిక్కెట్లన్ని దాదాపుగా క్లియర్
● గతంలో తిరుపతి ఛార్ట్ తర్వాత బుకింగ్‌కు నోఛాన్స్

గుంటూరు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): నిత్యం త్రివేండ్రం సెంట్రల్ - సికింద్రాబా ద్ మధ్యన ప్రయాణిస్తున్న నెంబరు.17229 శబరి ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరులో కరెంట్ బుకింగ్ సౌకర్యాన్ని సదరన్ రైల్వే కల్పించింది. ఈ రైలుకు ఇప్పటివరకు తిరుపతి చివరి ఛార్టింగ్ స్టేషన్‌గా ఉన్నది. దీని వలన గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో ఖాళీలు వస్తున్నప్పటికీ బుకింగ్ చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఈ విషయాన్ని గత కొంతకాలంగా జెడ్‌ఆర్‌యూసీసీ, డీఆర్‌యూసీసీ సభ్యులు రైల్వేకి నివేదిస్తున్నా ఆలకించడం లేదు. ఎట్టకేలకు సదరన్ రైల్వే స్పందించి గుంటూరులో మంగళవారం నుంచి కరెంట్ బుకింగ్ సదుపాయాన్ని ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని వలన తిరుపతి ఫైనల్ ఛార్టింగ్ అయిపోయిన తర్వాత వెయిటింగ్ లిస్టు టిక్కెట్‌లు క్లియర్ అయిపోయి ఖాళీలు ఉంటే అవి కరెంట్ బుకింగ్‌కు అందుబాటులోకి వస్తాయి. వాటిని మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు గుంటూరులో బుకింగ్ చేసుకొనే సదుపాయం ఇకపై ప్రయాణీకులకు ఉంటుంది. ఈ కారణంగా అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లే వారికి కరెంట్ బుకింగ్‌లో ఖాళీలుంటే వాటిని రిజర్వు చేసుకొనే అవకాశం ఉంటుంది.

కాగా చెన్నై - శ్రీ మాతా వైష్ణోదేవి కాత్రా అండమాన్ ఎక్స్‌ప్రెస్‌కి ఇప్పటివరకు న్యూగుంటూరు రైల్వేస్టేషన్‌లో రిమోట్ లోకేషన్ కోటా లేదు. దీని వలన స్లీపర్ క్లాస్ టిక్కెట్ బుకింగ్ చేసుకొన్న తొలి టిక్కెట్ నుంచే ఆర్‌ఎల్ డబ్ల్యూఎల్-1 నుంచి ప్రారంభమౌతుంది. ఒంగోలు నుంచి రిమోట్ లోకేషన్ ఉన్నా అక్కడ నుంచి బుకింగ్ చేసుకోవడానికి బెర్తులు లేవు. దీంతో ఇక్కడినుంచి న్యూఢిల్లీ, కాత్రా వెళ్లే వారు చెన్నై సెంట్రల్ నుంచి బుకింగ్ చేసుకొని బోర్డింగ్ న్యూగుంటూరు పెట్టుకొనేవారు. దీని వలన ప్రయాణీకులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని కూడా జెడ్‌ఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు ఉప్పలూరి శశిధర్‌చౌదరి రైల్వేబోర్డుకు నివేదించారు. దీనిపై స్పందించిన బోర్డు ఆగస్టు నెల రెండో వారం నుంచి ఈ రైలుకు చెన్నై సెంట్రల్ నుంచి న్యూగుంటూరు వరకు జనరల్ కోటా పెట్టారు. దీని వలన స్లీపర్‌క్లాస్ బెర్తులు 95 వరకు అందుబాటులోకి వచ్చాయి. అలానే థర్డ్ ఏసీ బెర్తులు 60 అందుబాటులోకి వచ్చాయి. ఈ సదుపాయం వలన ప్రయాణీకులకు ఆర్థికంగా నష్టం తగ్గుతుంది.

రూ.1.68 లక్షల సిగరెట్లు స్వాధీనం


గుంటూరులో విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న అనుమతి లేని సిగరెట్లు

గుంటూరు సిటీ, ఏప్రిల్ 16: గుంటూరు నగరంలోని హౌసింగ్ బో ర్డుకాలనీలో అనుమతులు లేని, నిషేధించబడిన సిగరెట్స్ అమ్ముతు న్నారనే సమాచారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆదేశాల మేరకు మంగళవారం దాడు లు నిర్వహించారు. విజిలెన్సు ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో జరిగి న ఈ దాడుల్లో రూ.1.68లక్షల విలువైన అనుమతులు లేని, నిషేధిత సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కోవి మాల్యాద్రి వీటిని విక్రయిస్తు న్నట్లు గుర్తించారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

యడ్లపాడు, ఏప్రిల్ 16: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు మంగళవాం అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన కీర్తి రాంబాబు, లింగారావుపాలెం గ్రామానికి చెందిన ఒంటిపులి అంకమ్మరావులు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు నిర్వహించారు. రాంబాబు వద్ద 22 క్వార్టర్ మద్యం సీసాలు, అంకమ్మరావు వద్ద 10 క్వార్టర్ సీసాలను గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే యడ్లపాడు గ్రామానికి చెందిన రాంబాబు వద్ద 250 క్వార్టర్ సీసాలు దొరకగా వైసీపీ నాయకుల ఒత్తిడితో 22 సీసాలు మాత్రమే దొరికినట్లుగా పోలీసులు కేసు నమోదుచేసినట్లు తెలుస్తోంది. రాంబాబు వైసీపీ సానుభూతి పరుడు కావడంతోపాటు అతని బాబాయి కుమారుడు ఎంపీటీసీ సభ్యుడు కూడా కావడంతో పోలీసులపై వత్తిడి తెచ్చి కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

88,620 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 68,903 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 88,620 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 64,678 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	17000
నెంబరు. 5	8600	15000
273	9500	14000
341	8500	13200
4884	8500	13200
సూపర్ 10	9000	13000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19000
బ్యాడిగి	8000	14000
దేవనూరు డీలక్స్	8500	13000
తెల్లకాయలు	5000	10500

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

గురజాలటౌన్, ఏప్రిల్16: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని దైదలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేతావత్ శ్రీనునాయక్(36) వ్యవసాయ కూలీ పనులతోపాటు విద్యుత్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో పంచాయతీకి సంబంధించిన మోటారు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్‌సరఫరా జరగడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయాడు. కుటుంబసభ్యులు గమ నించి అతడ్ని గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

ఉపాధిపనులు చేస్తూ గుండెపోటుతో కూలీ మృతి


కొండూరు కోటయ్య

దుగ్గిరాల, ఏప్రిల్16: ఉపాధిహామీ పనికి వెళ్లి కూలీ మృతిచెందిన ఘటన మండల గ్రామం ఈమ నిలో జరిగింది. మంగళవారం ఉదయం మున్నంగి అడ్డరో డ్డులో పంటకాల్వకు పనులు చేస్తున్నారు. కాల్వతవ్వ తూ కొండూరు కోటయ్య(58) అస్వస్థతకు గురై ఇంటి కి వెళ్లి ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెబుతూనే కుప్పకూలిపోయాడు. తెనాలి వైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు ధ్రువీకరించారు.

ట్రాక్టరు బోల్తా.. మహిళ మృతి


కృపావతి మృతదేహం

ముప్పాళ్ళ, ఏప్రిల్ 16: కూలీలను తీసుకొని పొలం పనులకు వెళుతున్న ట్రాక్టరు బోల్తా పడిన ప్రమాదంలో ఓ మహిళా కూలీ మృతిచెందగా నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తురకపాలెం గ్రామానికి చెందిన నాగోతు హృదయరాజు తన పొలంలో పనిచేయించేందుకు ముప్పాళ్ళ శివారు, కొంకావారిపాలెం గ్రామానికి చెందిన నలుగురు మహిళలను తన ట్రాక్టర్ ఇంజనుపై కూర్చొబెట్టుకొని తీసుకువెళుతున్నాడు. తురకపాలెం గ్రామ పొలిమేర సమీపంలోకి రాగా బ్రేక్ సరిగా పడకపోవడంతో ట్రాక్టరు రోడ్డుపక్కన కాల్వలోకి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టరు నడుపుతున్న రైతు హృదయరాజుతో సహా మహిళాకూలీలకు గాయాలయ్యాయి. వారిని వెంటనే నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన శిరిగిరి కృపావతి (27) మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతురాలు కృపావతి కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తులు ముప్పాళ్ళ పోలీసుస్టేషన్ ముందు రోడ్డుపై ధర్నా చేశారు. ఎస్‌ఐ హజరత్తయ్య ఇరువర్గాలతో మాట్లాడి సమస్య పరిష్కరించడంతో వారు ధర్నా విరమించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.04 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	132, 141, 152
చికెన్ విత్ స్కిన్	252.00
చికెన్ స్కిన్ లెస్	262.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



యానాది కుటుంబాలతో మాట్లాడుతున్న యానాదిహక్కుల పోరాటసమితి అధ్యక్షుడు శంకరప్రసాద్

టీడీపీతోనే నిజమైన అభివృద్ధి, రాజకీయ గుర్తింపు సాధ్యం

● యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు తిరువీధుల

కర్లపాలెం, ఏప్రిల్ 16 : యానాదులకు నిజమైన అభివృద్ధి, రాజకీయ గుర్తింపు టీడీపీతో సాధ్యమని యానాదిహక్కుల పోరాటసమితి అధ్యక్షుడు తిరువీధుల శంకరప్రసాద్ అన్నారు. మండలంలోని పాతనందాయపాలెం పంచాయతీ పరిధిలోని యానాది సంఘ కాలనీలో మంగళవారం యానాది కుటుంబాల ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యానాదులు, దళిత నాయకులు కలిసి బాపట్ల ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్రవర్మను, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని యానాదులకు సూచించారు. యానాది కార్పొరేషన్ ఏర్పాటు, గిరిజనపథకాలు, అభివృద్ధి సాధించుకుందామని, అది టీడీపీతోనే సాధ్యమని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మాజీ అధ్యక్షుడు కరీముల్లా పాల్గొన్నారు.

వితంతువుల విధి రాతలు మార్చిన గొప్ప సంఘసంస్కర్త కందుకూరి

● సాహితీభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ



వీరేశలింగం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నరసింహవర్మ, ఆదంషఫీ తదితరులు

బాపట్ల టౌన్, ఏప్రిల్ 16 : బాల్య వివాహాల నిరోధానికి, వితంతువుల పునర్వివాహానికి నాటి సమాజంపై నిరంతరం పోరాటం చేసిన త్యాగధనులు, వితంతువుల విధి రాతలు మార్చిన గొప్పసంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు అని సాహితీభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 176 జయంతి సభలో మంగళవారం సాహితీభారతి కోశాధికారి ఆదంషఫీ, ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రిరావు సంయుక్తంగా మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు సమాజంలో సామాజిక రుగ్మతలు దూరం చేయటానికి 130 పైచిలుకు రచనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రచయితలు కీర్తివెంకయ్య, ఎస్.కృష్ణ, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిమార్గాన్ని పెంపొందించుకోవాలి

● విశ్వహిందుపరిషత్ జిల్లా కార్యదర్శి శివన్నారాయణ

కర్లపాలెం,ఏప్రిల్ 16 : ప్రతి ఒక్కరు భక్తిమార్గాన్ని పెంపొందించుకోవాలని విశ్వహిందుపరిషత్ జిల్లా కార్యదర్శి సీహెచ్ శివన్నారాయణ అన్నారు. మండలంలోని దమ్మనవారిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, రెడ్డిపాలెం గ్రామాలలో విశ్వహిందుపరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం భజన బృందం సభ్యులకు హనుమాన్‌చాలీసా పుస్తకాన్ని పంపిణీ చేశారు. శ్రీరామనవమితోపాటు ప్రతి రోజు అందరూ హనుమాన్‌చాలీసా పారాయణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందుపరిషత్ మహిళా సత్సంగ్ ప్రముఖ్ బండ్రెడ్డి రజనీ, మద్దుల వెంకటేశ్వర్లు, అంగలకుదురు నటరాజన్, కర్లపాలెం ఇన్‌చార్జి నందిపాటి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ చాలీసా పుస్తకాలను అందజేస్తున్న వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి శివన్నారాయణ తదితరులు

మే 11న జాతీయ లోక్ అదాలత్

బాపట్ల, ఏప్రిల్ 16 : జాతీయ లోక్ అదాలత్ మే11వ తేదీన నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి కేపీ బాలాజి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాపట్ల కోర్టుల సముదాయంలో నిర్వహించే ఈ లోక్ అదాలత్‌లో రాజీపడతగిన క్రిమినల్, సివిల్, చెక్కు బౌన్స్, రెవెన్యూ, మోటారు ప్రమాద బీమా, బ్యాంక్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీలిటికేషన్ కేసులు పరిష్కరించనున్నారని అన్నారు. ఈ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన వర్క్‌షాపు

బాపట్ల, ఏప్రిల్ 16 : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాపు మంగళవారంతో ముగిసింది. బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు ప్రాజెక్ట్ తయారీ మార్గాలు, పారిశ్రామిక ప్రమాణ నైపుణ్యాలపై జరిగిన ఈవర్క్‌షాపునకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధునిక నైపుణ్యాలను విద్యార్థులు పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీటెక్ పూర్తయిన తర్వాత ఉద్యోగాలకు వెళ్ళినప్పుడు కావాల్సిన నూతన ప్రాజెక్ట్ తయారీ విధానం తెలుసుకోవటం వల్ల ఉద్యోగ జీవితం సులభతరమౌతుందని ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్, డాక్టర్ ఎం.రాజేష్‌బాబు, డాక్టర్ కె.మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన కలిగి ఉండాలి : ప్రిన్సిపల్



విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న ఆర్టిడ్స్ ప్రతినిధులు

బాపట్ల, ఏప్రిల్ 16 : విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన కలిగియుండాలని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నజీర్ తెలిపారు. కళాశాలలో ఆర్టిడ్స్, ఆర్‌బీఐ సంయుక్త ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించగా స్టేట్ బ్యాంక్ అధికారి రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్‌బీఐ పథకాలు, రుణాలు పొందేవిధానం గురించి వివరించారు. రీసోర్స్‌పర్సన్ ఆర్ఎస్ శంకరరావు మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కచ్చితమైన రూల్స్, ప్రభుత్వ పథకాలు, రుణాలకు సంబంధించిన వివరాలను, సబ్సిడీ పథకాలను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్ శ్రీనివాస్, సంస్థ సెక్రటరి వై.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దగాపడిన దళితులు

● 27 ఎస్సీ, ఎస్టీ పథకాలు నిర్వీర్యం
● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



జిల్లేపల్లిలో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్

నగరం, ఏప్రిల్ 16 : రాష్ట్రంలో వైసీపీ పాలనలో దళితులను దగా చేసి మోసం చేశారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నా రు. మంగళవారం మండలంలోని జిల్లేపల్లి, వెనిగళ్ళవారిపాలెం, పమిడిమర్రు గ్రామాల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎస్సీ లు, నాఎస్టీలు అంటూ ఊదర గొట్టే జగన్‌రెడ్డి దళితులకు సంక్షే మం ఎక్కడ చేశారంటూ ప్రశ్నించారు. 27 ఎస్సీ, ఎస్టీ పథకాలను నిర్వీర్యం చేసి దళిత వర్గాలను నట్టేట ముంచారన్నారు. నీ అరాచ క పాలనకు వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతకు నిదర్శనమే టీడీపీలో చేరికలని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే కూటమి గెలవాలని.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా వైసీపీకి బుద్ధి చెప్పాలని సూచించారు. రాష్ట్రం ఐదేళ్ళ పాలనలో అన్ని విధాలా వెనక్కి వెళ్ళిందని.. యువత ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలం చెందారన్నారు. విద్యుత్, ఆర్టీసీ, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతం గా పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాల వారిని రోడ్డున పడేలా చేశారన్నారు. ప్రజలంతా నాకు అండగా ఉండి మీఅమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మం డల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, విచారపు కుటుంబరావు, తాతా ఏడు కొండలు, కొలసాని రాము, చలమయ్య, కేసన రామకృష్ణ, జనసేన పార్టీ సమన్వయ కర్త మత్తి భాస్కరరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా టీడీపీ : అనగాని

చెరుకుపల్లి, ఏప్రిల్ 16: ఆపదలో ఉన్న వారికి టీడీపీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవా రం ఆరుంబాక గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రావూరి అప్పయ్య ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆయనను పరామర్శించారు. అదేవిధంగా కొత్తపేటలో ఇటీవల మృతి చెందిన డేగల సంపూర్ణమ్మ మృతికి సంతాపం తెలిపి కుటుంబసభ్యులైన డేగల సుబ్బారావును పరామర్శించారు. చెరుకుపల్లి గౌడపాలెంలో పదో వార్డు మెంబరు నాగుల నారాయణ మృతికి సంతాపం తెలిపి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూషడపు కుమారస్వామి, తాతా ఏడుకొండలు, నాగుల నరేంద్ర, వుయ్యూరు శివ, ఎనుగుల కోటేశ్వరరావు, పిట్టు శ్రీనివాస్‌రెడ్డి, నాగుల పున్నారావు, వీరంకి శివ, ఊచా వీర్లంకయ్య, వి.కిరణ్, ప్రసాదం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అప్పయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తా

● టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన



ప్రజలకు అభివాదం చేస్తున్న ఉమ్మడి ఎమ్మెల్యేఅభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

కర్లపాలెం, ఏప్రిల్ 16 : ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించటమే లక్ష్యంగా పని చేస్తానని బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని పెదగొల్లపాలెం పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీ, నక్కలవారిపాలెం, పెదమార్పువారిపాలెం, మరకావారిపాలెం, మార్పు చెన్నయ్‌వారిపాలెం, యారంవారిపాలెం, బత్తులవారిపాలెం, పెదగొల్లపాలెం, గాదె వెంకటరెడ్డికాలనీ, పేరలిపాడు గ్రామాలలో వేగేశన నరేంద్రవర్మ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారానికి వెళ్ళగా ఆయా గ్రామాలలోని ప్రజలు పూలజల్లులతో, పార్టీజెండాలు చేతబూని ఘన స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన వందలాది మంది కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని నరేంద్రవర్మకు, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వందలాదిమంది కార్యకర్తలు నరేంద్రవర్మ వెంట ద్విచక్రవాహనాలో భారీ ర్యాలీ నిర్వహించారు. నరేంద్రవర్మ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్ళల్లో కుల, మతాలకు అతీతంగా తీరప్రాంత గ్రామాల వరకు పూర్తి స్థాయిలో తాగు, సాగు నీరు అందిస్తామని, రహదార్లు అన్నిటిని అధునాతన సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని తమను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు నామన వెంకటశివన్నారాయణ, జనసేన మండలాధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, బీజేపీ నాయకులు కొ్ట్రా రామకృష్ణ, టీడీపీ ముస్లిం నాయకులు ఎండీ మొహిద్దీన్‌బేగ్, పమిడి రవీంద్ర, ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, జోగి సజ్జనరావు, జోగి దాసు, పిట్ల వసంతరెడ్డి, బొద్దుకూరి విజయ, కట్టా సుజాత, పఠాన్, ఖాజా, మెకానిక్‌బాబు, బాషా, మండలంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నరేంద్రవర్మకు పూలజల్లులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

టీడీపీలో చేరిన కొత్తూరు ముస్లిం యూత్

కర్లపాలెం, ఏప్రిల్ 16 : కర్లపాలెం పంచాయతీ ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా, గ్రామపార్టీ అధ్యక్షుడు షేక్ బాజి, కోఆప్షన్ మాజీ సభ్యుడు షేక్ బాషా, ఖాజామొహిద్దీన్ తదితర నాయకుల ఆధ్వర్యంలో కొత్తూరు ముస్లిం యూత్ మంగళవారం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. నరేంద్రవర్మ వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముస్లిం టీడీపీ నాయకులకు నరేంద్రవర్మ అభినందనలు తెలిపారు.

నవమి ఉత్సవాలకు ముస్తాబు

వేమూరు, ఏప్రిల్ 16: శ్రీరామనవమి వార్షిక ఉత్సవాలకు మం డల పరిధిలోని గ్రామాల్లో రామాలయాలు ముస్తాబు చేశారు. బుధవారం లోక కళ్యాణార్థంగా నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి గ్రామంలో రామ మందిరాలతో పాటు పురాతనమైన రామాలయాలను అలంకరించి చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు.

● కొల్లూరు,ఏప్రిల్ 16: శ్రీరామనవమికి రామాలయాలు ముస్తాబు చేశారు. గ్రామాల్లో ఉన్న రామాలయాల వద్ద నవమి ఉత్సవాలకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. స్వామి వారి కల్యాణాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

● పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 16 : స్థానిక శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ సీతారామస్వామి కల్యాణ మహోత్సవాలు జరుగుతాయని శ్రీ సీతారామస్వామి దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

వైసీపీ, టీడీపీ నాయకులపై కేసు నమోదు

బాపట్ల, ఏప్రిల్ 16 : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో కవ్వింపు చర్యలకు పాల్పడిన వైసీపీ నాయకులతోపాటు టీడీపీ నాయకులపై పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ యు.శ్రీనివాసులు తెలిపారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు వైసీపీ నాయకులు ఆట్ల ప్రసాదరెడ్డి, గునిమిని మణికంఠరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, జోగి రాజా, చింతల రాజశేఖర్‌లతోపాటు మరికొందరిపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు జోగి రాజాబాబు ఫిర్యాదు మేరకు అంబేద్కర్ సేవాసమాజం అధ్యక్షుడు దగ్గుమల్లి కిరణ్‌కుమార్, టీడీపీ నాయకులు ముప్పిరి రాజశేఖర్, గొలపల శ్రీనివాసరావు, అల్లూరి వర్మ, నర్రావుల గోపి మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ఉల్లంఘనకు పాల్పడినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

చెట్టును ఢీకొని ఆటోడ్రైవర్ మృతి



శ్రీనివాసులు మృతదేహం

బాపట్లరూరల్, ఏప్రిల్ 16 : రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మంగళవారం అప్పికట్ల గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. బాపట్ల రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చీరాల మండలం తోటవారిపాలెం గ్రామానికి చెందిన కిరణా వ్యాపారి గంగాధర్ అదేగ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ గుండుబోయన శ్రీనివాసులతో కలిసి ఆటోలో గుంటూరుకు కిరణా సరుకుల కోసం వెళుతుండగా అప్పికట్ల గ్రామసమీపంలోని నల్లమడ కాల్వ మలుపు వద్ద ఆటో అదుపు తప్పి చెట్టును వేగంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆటోడ్రైవర్ శ్రీనివాసులు (24) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న మరో వ్యక్తి గంగాధర్‌కు గాయాలుకావటంతో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. శ్రీనివాసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ శ్రీహరి తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

బాపట్ల, ఏప్రిల్ 16 : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం బాపట్ల పబ్లిక్ స్కూల్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు గురించి అగ్నిమాపకాధికారి వై.వెంకటేశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎల్‌పీజీ గ్యాస్, విద్యుత్, కేర్‌లెస్ స్మోకింగ్ వలన జరిగే ప్రమాదాలు గురించి వివరించారు. ఎల్‌పీజీ గ్యాస్ డెమో చూపించి నివారించే పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అగ్నిమాపక ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై టీడీపీ నాయకుల ఫిర్యాదు

బాపట్ల, ఏప్రిల్ 16 : బాపట్ల మండలం జిల్లెళ్ళమూడి గ్రామంలో ఎమ్మెల్యే కోన రఘుపతి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లు షేక్ పర్వీన్, మల్లా దీప్తిలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవికి మండల టీడీపీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కార్యదర్శి గుడిపల్లి సాంబశివరావు, బీసీసెల్‌నాయకుడు హనుమాన్‌జి, చెన్నుపాటి కిషోర్‌లు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

బాపట్ల మండలంలో 65మంది వలంటీర్లు రాజీనామా

బాపట్లరూరల్, ఏప్రిల్ 16 : బాపట్ల మండలంలోని 65మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా రాజీనామా పత్రాలను మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఏవో రజనీకి అందజేశారు.

వేమూరు మండలంలో 22 మంది...

వేమూరు, ఏప్రిల్ 16: వేమూరు మండలపరిధిలో మంగళవా రం 22 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించినట్లు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. మొత్తం 227మంది వలంటీర్లు ఉండగా వారిలో 122మంది రాజీనామా చేశారని అన్నారు. మంగళవారం రాజీనామా చేసిన వారిలో పెరవలిపా లెం గ్రామానికి చెందిన 18 మంది, వేమూరుకు చెందిన ముగ్గురు, చదలవాడకు చెందిన ఒకరు ఉన్నట్లుగా వివరించారు.

శిరోముండనం కేసులో కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

● టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కనపర్తి

భట్టిప్రోలు, ఏప్రిల్ 16: కోనసీమ రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో దళితుడిని హింసించి ఇద్దరికి శిరోముండ నం చేసిన ఘటనలో దోషులను శిక్షిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కనపర్తి సుందరరావు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అతని అనుచరులు గత ఏడాది డిసెంబర్ 29న ఐదుగురు దళితులను హింసించి ఇద్దరికి శిరోముండనం చేయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, దళిత సంఘాలు పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన సంగతి విదితమేనన్నారు. నిందితులైన ఎమ్మెల్సీ త్రిమూర్తులు, అనుచరులు 10 మందికి 18 నెలలు జైలు శిక్షతో పాటుగా రూ.2 లక్షల జరిమానా ను విధిస్తూ విశాఖపట్టణం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక ప్రత్యే క కోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన తెలియజేశారు.

20న సర్వసభ్య సమావేశం

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 16 : స్థానిక మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఇన్‌చార్జి ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు అధ్యక్షతన జరుగుతుందని పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి బీవీ రమణమూర్తి తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని జడ్పీటీసీలు, ఉపఎంపీపీలు, మండల కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు.

షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవం

కొల్లూరు, ఏప్రిల్ 16: మండలంలోని జువ్వలపాలెంలో షిరిడీసాయి, సత్యసాయిబాబా మందిర 33వ వార్షికోత్సవం మంగళవా రం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకుని సాయిబాబా విగ్రహానికి లక్ష మల్లెల పూజ, ఆవుపాలతో మూలవిరాట్‌కు అభిషేకం జరిపించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఆయా కార్యక్రమాలను సాయి మందిర నిర్వాహకులు పర్యవేక్షించారు.



కొల్లూరులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మురళీకృష్ణ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు

టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలి

కొల్లూరు, ఏప్రిల్ 16 : టీడీపీ కూటమి అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ టీడీపీ, జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కొల్లూరు గౌడపాలెంలోని ఆంజనేయస్వామి గుడిలో ఆయా పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ఆనందబాబు, కృష్ణాప్రసాద్‌లను గెలిపించాలని కోరుతూ, బాబు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ఓటర్లకు పంపి ణీ చేశారు. ప్రచారంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసా ద్, జనసేన మండల కన్వీనర్ బి.చలమయ్య, జనసేన నాయకు లు సమ్మెట దుర్గాప్రసాద్, మేకా బాలాజీ, శివయ్య, టీడీపీ నాయకులు యలవర్తి కోటేశ్వరరావు, సుంకర రాంబాబు, గుమ్మడి శివ, కొడాలి నారాయణ, జీఎల్‌జీ భగవాన్, పచ్చిశెట్టి సత్యకుమార్, ఎన్నారై మణికంఠ, పమిడిముక్కల శిరీష, కొత్తపల్లి మధు, కాసరనేని మోహన్, ముస్నంగి విజయ్, కోగంటి శివవెంకటేశ్వరరావు, గద్దె నాగేశ్వరరావు, వెలివెల శ్రీరాములు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

● టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మొవ్వా శరత్‌చంద్ర

చుండూరు ఏప్రిల్ 16 : తెలుగుదేశం పార్టీ ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం, సంపూర్ణ అభివృద్ధి లభిస్తుందని బాపట్ల పార్లమెంటరీ కమిటీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మొవ్వా శరత్‌చంద్ర తెలిపారు. మంగళవారం మోదుకూరు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించి తెలుగుదేశం చేపట్టబోయే వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. జగన్ పాలనలో హింసా రాజకీయాలు, విధ్వంసం తప్పితే అభి వృద్ధి ఈసం అంత కూడా కనిపించడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల సీనియర్ నాయకులు ఆళ్ళ సుబ్బారెడ్డి, తియ్యగూర రాఘవారెడ్డి, పద్యాల కేశవ, కొల్లి శ్రీనివాస్‌రెడ్డి, సింహాద్రి వినోద్, దేవరపల్లి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ళ వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

● ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి

రేపల్లె, ఏప్రిల్ 16: ఐదేళ్ళ వైసీపీ పాలనలో తీరప్రాంతం అభి వృద్ధి శూన్యమని ప్రతిఒక్కరూ ఎన్డీయే కూటమి అభ్యర్థులకు అండగా నిలిచి గెలుపునకు కృషి చేయ్యాలని ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని 27, 28 వార్డుల్లో ఎమ్మెల్యే అనగాని గెలుపు కోసం మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభి వృద్ధి చెయ్యకపోగా భూకబ్జాలు, వైసీపీ నేతల దౌర్జన్యాలు, అన్యా యాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టటం, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తీరప్రాంతం అభివృద్ధి చెందాలంటే అది అనగానితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, గోగినేని పట్టాభి రామారావు, జీవీ నాగేశ్వరరావు, డొక్కు రామకృష్ణ, దేవగిరి రంగారావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, చెన్ను నాగమల్లేశ్వరరావు, జనసేన నాయకులు రాసంశెట్టి మహేష్, టీడీపీ మహిళా నాయకురాలు దున్నా జయప్రద, యలవర్తి లక్ష్మీ, మోర్లఅరుణ నాగశ్రీ, పంతగాని ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు శివప్రసాద్, టీడీపీ నాయకులు

మల్లేశ్వరుని హుండీ ఆదాయం లెక్కింపు

భట్టిప్రోలు, ఏప్రిల్ 16 : భట్టిప్రోలు రథం సెంటర్లో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం హుండీని మంగళవారం లెక్కించారు. ఇటీవల జరిగిన మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవదాయశాఖ సబ్‌డివిజన్ తనిఖీదారు కుమార్‌బాబు పర్యవేక్షణలో హుండీని తెరచి నగదును లెక్కించ గా రూ.1,44,419లు ఆదాయం వచ్చినట్లు దేవదాయశాఖ అధికారులు తెలిపారు. గత సంవత్సరం హుండీ ద్వారా రూ.30,624 ఆదాయం రాగా ఈ ఏడాది హుండీ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఈవో దీవి వెంకట అప్పలాచార్యులు, ట్రస్టీలు, పద్మశాలీయ సంఘీయులు, దేవదాయశాఖ సిబ్బందిపాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి సభ్యులు ప్రచారంలో పాల్గొనాలి

చెరుకుపల్లి, ఏప్రిల్ 16: టీడీపీ, జనసేన, బీజేపీ, కూటమి అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్‌కు ప్రతి ఒక్కరూ ప్రచారం నిర్వహించాలని టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. మంగళవారం గుళ్ళపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 18, 19, 20తేదీల్లో గుళ్ళపల్లి, తూర్పుపాలెం గ్రామాల్లో నిర్వహించనున్నామని కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయ కూటమి సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు దివి రాంబాబు, మొఖమాటం రాధాకృష్ణమూర్తి, పూషడపు కుమారస్వామి, శివ, జనసేన నాయకులు మత్తి భాస్కరరావు, మొఖమాటం పృథ్వీ, కాజా నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు కందుల చంద్రమౌళి, పూషడపు కృష్ణప్రసాద్, ఊచా గాంధీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో

● తీవ్రంగా గాయపడిన వాహనదారుడు

కొల్లూరు, ఏప్రిల్ 16: ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న సంఘటనలో వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. కొల్లూరు నుంచి వేమూరు వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్న నారగాని సుబ్బారావును తెనాలి వైపు నుంచి వస్తున్న ఆటో కొల్లూరు బోసునగర్ వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయాల పాలయ్యాడు. ప్రమాదాన్ని గుర్తించిన బోసునగర్ వాసులు వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా అంబులెన్స్ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ప్రథమ చికి త్స చేసి మెరుగైన వైద్యం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆటోడ్రైవర్ తెనాలి మారీసుపేటకు చెందిన మో పర్తి రవిగా గుర్తించారు. వైద్యశాల నుంచి క్షతగాత్రుడి ఫిర్యాదు వస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

దుర్మార్గ పాలన అంతానికే కూటమి పోరాటం

- పేదల కోసం పుట్టిన పార్టీ టీడీపీ
- జయహో బీసీలో ఎమ్మెల్యే ఏలూరి
- ఇంకొల్లు ప్రచారంలో మహిళల బ్రహ్మరథం

ఇంకొల్లు, ఏప్రిల్ 16 : జగన్‌రెడ్డి దుర్మార్గ పాలనను అంతం చేసేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పోరాటం చేస్తోందని కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉద్ఘాటించారు. మంగళవారం ఇంకొల్లు, పావులూరులో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా పావులూరి ఆంజనేయస్వామి గుడిలో ఏలూరి పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఏలూరికి బ్రహ్మరథం పట్టారు. హారతలిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఇంకొల్లులో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఏలూరి మాట్లాడారు. బీసీల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు. పేదల కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు తెలపాలన్నారు. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ఇంకొల్లులో ఆటోనగర్‌ను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పావులూరులో ఇంటి స్థలాల సమస్యను పరిష్కరిస్తానన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసి పేదల సంక్షేమానికి పాటుపడతానన్నారు. ఇంకొల్లులో స్టాలిన్‌పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 22న నా నామినేషన్ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచీ తరలివచ్చి ఆశీర్వదించాలని ఏలూరి కోరారు. స్టాలిన్‌పేట చర్చిలో పాస్టర్లు ఏలూరి గెలవాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇంకొల్లుకు చెందిన వైసీపీ ఎంపీటీసీ సభ్యుడు అయోషాబుడే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు రామకృష్ణ, పెదపూడి విజయకుమార్, బీసీ నాయకులు గుంజి వెంకట్రావు, వీరగంధం, బాబర్, శ్యాం, రఫీ, బట్టు శ్రీనివాసరావు, బేతపూడి, పాలేరు రామకృష్ణ, కరి శ్రీను, వలేరు మార్క్స్ పాల్గొన్నారు.


బీసీలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి


ఇంకొల్లులో ఏలూరితో కలిసి ప్రచారంలో పాల్గొన్న మహిళలు

మైనారిటీలకు ఆటోనగర్‌ని ఏర్పాటు చేస్తా

- గొట్టిపాటినగర్‌లో షాదీఖానాకు కృషి : ఎమ్మెల్యే ఏలూరి
- వైసీపీని వీడి టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

మార్టూరు, ఏప్రిల్ 16 : మార్టూరు గ్రామంలో మైనారిటీలకు ఆటో నగర్‌ని ఏర్పాటు చేస్తానని, గొట్టిపాటినగర్‌లో షాదీఖానా నిర్మాణానికి కృషి చేస్తానని కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. మంగళవారం మార్టూరు గ్రామంలోని గొట్టిపాటినగర్‌కు చెందిన 20 మైనారిటీ కుటుంబాలు వైసీపీని వీడి ఏలూరి క్యాంప్ కార్యాలయంలో టీడీపీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే ఏలూరి కండువాలను వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ గొట్టిపాటినగర్‌లో కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇంకొల్లు మైనారిటీలకు ఆటోనగర్‌ని ఏర్పాటు చేస్తానని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పర్చూరు, మార్టూరులో ఆటో నగర్‌ల నిర్మాణం చేపడతానన్నారు. నియోజకవర్గంలో అన్ని చోట్లా కబ్రస్థాన్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతానన్నారు. నియోజకవర్గంలో 25 వేల మంది పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో షేక్ ఇస్మాయిల్, షేక్ సుభాని, షేక్ కాలేషావలి, షేక్ కరీంబాషా, సోడాగుడి అజయ్, షేక్ బాజి, షేక్ సుభాని, షేక్ బాజి, పఠాన్ ఉమర్ అహ్మద్, షేక్ నాగూర్ వలి, షేక్ సుభాని, షేక్ జిలాని, షేక్ గౌస్, పఠాన్ బాజి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ రజాక్, షేక్ ఫరూక్, ఉస్మాన్, జిలాని, సుభాని పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన గొట్టిపాటినగర్‌కు చెందిన మైనారిటీ కుటుంబాలు

ఏలూరిని గెలిపించండి.. మహిళల ప్రచారం

ఎమ్మెల్యేగా మూడోసారి ఏలూరి సాంబశివరావును గెలిపించాలని మంగళవారం కిషోర్‌కాలనీలో టీడీపీ మహిళా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కిషోర్ కాలనీలో ఏలూరి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, సమస్యలు పరిష్కారం కావాలంటే తిరిగి ఏలూరిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రం బాగు కోసం బాబును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి వెనుక కాలనీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పుటూరి రమాదేవి, అరుణ కస్తూరి, రాధ, జంపని శ్రీను, తాటి నాగేశ్వరరావు, పుట్టా శ్రీను, కాకోలు వెంకటేశ్వర్లు, గన్నవరం బుడే, గొట్టిపాటి వెంకట్రావు కమ్మ శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఓటు హక్కు అమూల్యమైనది

చినగంజాం, ఏప్రిల్ 16 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదని తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చినగంజాం గ్రామంలో మంగళవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ వజ్రాయుధం లాంటిదని ప్రలోభాలకు గురై ఓటును దుర్వినియోగం చేయొద్దని సూచించారు. స్వేచ్ఛగా ఓటును వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారలు, యువత పాల్గొన్నారు.

ఓటు వినియోగంతోనే అభివృద్ధి

చీరాలటౌన్, ఏప్రిల్ 16 : ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని సక్రమంగా వినియోగించుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, స్వీప్ నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వాడరేవులో స్వీప్ ఓటు హక్కు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్స్యకార ఓటర్లకు ఓటు ప్రాధాన్యతను తెలియజేశారు. మానవహారం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ అధికారులు వెంకటరావు, శోభన్‌బాబు, ఏపీఎం సుబ్బారావు, స్వాతి, శ్రీనివాసులు, వీవోఎలు, స్థానికులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని వినియోగించుకోవాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆత్మారావు

చినగంజాం, ఏప్రిల్ 16 : చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చినగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు అన్నారు. అంబేడ్కర్ సెంటర్‌లో చినగంజాం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. రిక్షా కార్మికులు, పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. వేసవి ముగిసే వరకూ చలివేంద్రం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మస్తాన్‌రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సంతకాలకే పరిమితమైన సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ

బల్లికురవ, ఏప్రిల్ 16 : మూడు మాసాల కోసారి గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎన్నికల కోడ్ నేపథ్యంలో సభ్యుల సంతకాలు తీసుకొని ముగించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మెత్తం 15 మంది సభ్యులకు గాను అయిదుగురు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఎలాంటి సమీక్షా సమావేశాలు నిర్వహించరాదని ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎంపీడీవో హనుమారెడ్డి సమావేశానికి వచ్చిన సభ్యు లు అధికారుల సంతకాలను తీసుకొని వెంటనే ముగించారు.

నేర నియంత్రణకు సహకరించకుంటే చర్యలు

వాడరేవు(చీరాలటౌన్), ఏప్రిల్ 16 : నియంత్రణకు అందరూ సహకరించాలని, లేకుంటే కటిన చర్యలు తప్పవని ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వాడరేవులో పోలీసు కవాతు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కోడ్ అమలులో ఉందని వివరించారు. అంతేకాకుండా అన్ని ప్రాంతాల్లో నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఉల్లంఘిస్తే తప్పుకోలేరని చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని భిన్నంగా వ్యవహరిస్తే కేసులు తప్పవన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ పోలీసుల తనిఖీలు

పర్చూరు, ఏప్రిల్ 16 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యంను అక్రమంగా తరలించకుండా ఎస్ఈబీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ సమీప కూడలిలో ఎస్ఈబీ సీఐ ఎం.భుజంగరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.


గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ యువ నేతలు

టీడీపీకి వైసీపీ యువనేతల మద్దతు

గొట్టిపాటి సమక్షంలో పార్టీలో చేరిక

మేదరమెట్ల , ఏప్రిల్ 16 : మేదరమెట్లకు చెందిన వైసీపీ యువ నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో చేరి టీడీపీకి మద్దతు తెలిపారు. మంగళవారం ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో మేదరమెట్లకు చెందిన వైసీపీ యువనేతలు మన్నె వెంకటేష్, మన్నె ఆశోక్, మన్నె వేణు, పి.నాగరాజు, రావూరి అర్జున్, మన్నె రామకృష్ణ, నీలం దేవేంద్ర, రవి, రాంబాబు, శోభన్‌బాబు తదితరులు వైసీపీ వీడి రాగా వారికి గొట్టిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని యువనేతలు ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మన్నె ప్రసాద్, వేగూరి ప్రేమ్‌కుమార్, ఓగూరి శ్రీనివాసరావు, ముప్ప నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శలు

పంగులూరు, ఏప్రిల్ 16 : మండలంలోని నూజెళ్లపల్లి, తూర్పుతక్కెళ్లపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పర్యటించారు. నూజెళ్లపల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన శానం హనుమంతరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఆపరేషన్ చేయించుకొని ఇంటివద్ద ఉన్న తక్కెళ్లపాడు టీడీపీ నేత మద్దిరెడ్డి పిచ్చిరెడ్డిని గొట్టిపాటి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కేవీ సుబ్బారావు, రావూరి రమేష్, గొట్టిపాటి కాజా, జాగర్లమూడి సుబ్బారావు ఉన్నారు.

వృథాగా సాగర్ జలాలు

- పొలాల్లోకి పోతున్న తాగునీరు
- పట్టించుకోని అధికారులు
- తాగునీటి చెరువులు నిండేదెలా అని ప్రశ్నిస్తున్న ప్రజలు
- వెంటనే కట్టడి చర్యలు చేపట్టాలని డిమాండ్


బ్రాంచి కాలవకు విడుదలైన సాగర్ నీరు


వల్లాపల్లి సమీప పొలాల్లోకి వృథాగా వెళ్తున్న నీరు

బల్లికురవ, ఏప్రిల్ 16 : తాగు నీటి కోసం విడుదలైన సాగర్ జలాలు వృథాగా పోతున్నాయి. వేసవిలో గ్రామాలలో తాగు నీటి ఎద్దడి పెద్ద ఎత్తున నెలకొనడంతో ప్రభుత్వం తాగు నీటి చెరువులను నింపేందుకు సాగర్ నీటిని అద్దంకి బ్రాంచి కెనాల్ కాలవకు విడుదల చేసింది. చుక్క నీటిని వృథా కానివ్వకుండా తాగు నీటి చెరువులకు పెట్టాలని ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేసిన ఏబీసీ కాలవ నుంచి మాత్రం తాగు నీరు వృథాగా పంట దుక్కులపై గుండా ప్రవహిస్తోంది. ఇలా అయితే దిగువన ఉన్న తాగు నీటి చెరువులకు నీరు ఎలా చేరుతుందని ప్రజలు అంటున్నారు. అధికారులు కాలవకు నీరు రాకముందే కాలవకు యూటీలకు ఉ న్న రంధ్రాలను పూ డ్చక పోవడం వల నే ఇప్పుడు నీరు వృథా అవుతుందని ప్రజలు అరోపిస్తున్నారు. బల్లికురవ మండల పరిధిలోని అద్దంకి బ్రాంచి కాలవ 33వ మైలు వద్ద వల్లాపల్లి గ్రామ సమీపంలో ఉన్న యూటీ రంధ్రం ద్వారా పెద్ద ఎత్తున ఏబీసీ కాలవ నీరు పంట దుక్కులపైకి పారుతోంది. తాగునీటి చెరువులకు చేరాల్సిన నీరు ఎవరికి ఉపయెగ పడకుండా పోతుండడం చూసిన బాటసారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే అరకొరగా సాగర్ డ్యాం నుంచి వస్తున్న తాగు నీరు ఇలా చెరువులకు ఎలా చేరుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ, ఎన్ఎస్పీ అధికారుల పర్యవేక్షణ చేపట్టాలని వారు కోరుతున్నా రు. వల్లాపల్లి వద్ద ఉన్న ఏబీసీ కాలువ నుంచి అంబడిపూడి వరకు పంట పొలాల మీదుగా నీరు వస్తోందని వెంటనే అధికారులు వృథా నీటిని కట్టడి చేసి చెరువులకు చేరేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

108లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

చీరాలటౌన్, ఏప్రిల్ 16 : 108 వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్, పైలట్ (డ్రైవర్) పోస్టులకు అర్జీలు స్వీకరిస్తున్నట్లు జిల్లా మేనేజర్ బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు జీఎన్ఎం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బీఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసి ఉండాలన్నారు. అభ్యర్థుల వయసు 35 దాటరాదని, అర్హులైన వారు ఈనెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 830 953 0078, 888 510 7040 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రా అగ్రస్థానం

- జగన్‌రెడ్డి పాలనలో కుదేలైన వ్యవసాయం
- టీడీపీ అధికారంలోకి రాగానే రూ.20వేల పెట్టుబడి సాయం
- కూటమి అభ్యర్థి గొట్టిపాటి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 16 : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో వ్యవసాయం లాభసాటిగా ఉండేదని, ప్రస్తుతం జగన్‌రెడ్డి విధానాలతో రైతుల ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యలలో 2వ స్థానంలో ఉందని అద్దంకి కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం రవికుమార్ మండలంలోని కొత్తరెడ్డిపాలెం, శింగరకొండపాలెం గ్రామాలల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసే సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20వేలను అందిస్తామన్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేసేలా చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎంతో ముఖ్యమైన నీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా గాలికొదిలేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పోలవరం, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగు, ప్ర జలకు తాగునీటి కష్టాలను తీర్చుతారన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగిన గొట్టిపాటి స్థానిక సమస్యలను మహిళల ద్వారా తెలుసు కున్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని మాటిచ్చారు. టీడీపీ హయాంలో వ్యవసాయానికి సంబంధించి ఉద్యాన వన, వాణిజ్య పంటలకు రూ.20 కోట్ల రాయితీపై సామగ్రి, యంత్రాలను అందిం చి వ్యవసాయన్ని పండుగలా మార్చామన్నారు. వైసీపీ పాలనలో వ్యవసాయం దండగలా మారిందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర రాక, ఆరుగాలం కష్టించిన పంటలు తుఫాన్‌లకు నష్టపోగా రైతులకు వైసీపీ చిల్లిగవ్వ కూడా చెల్లించలేదన్నారు. పంటల సాగు కోసం చేసిన అప్పులు చెల్లించలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారన్నారు. గొట్టిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ జగన్‌రెడ్డి మాయమాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూ స్తున్నారన్నారు. రైతులు ఆలోచించి మరోసారి వైసీపీకి ఓటు వేసి మోసపోవద్దని గొట్టిపాటి అప్రమత్తం చేశారు. సిద్ధం సభలతో ప్రజలను మభ్య పెట్టేందుకు జగన్‌రెడ్డి డ్రామాలు మొదలు పెట్టారని, వాటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, యువతకు ఉద్యోగాలు లేకుండా చేసిన జగన్‌రెడ్డిని ఓటుతో తరిమేయాలని గొట్టిపాటి పిలుపునిచ్చారు. మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్ర మంలో పరిసర గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదరించండి..అందరికీ అందుబాటులో ఉంటా

కూటమి అభ్యర్థి కొండయ్య


న్యాయవాదులతో మాట్లాడుతున్న కొండయ్య

చీరాల, ఏప్రిల్ 16 : పరిస్థితులన్నీ మీకు తెలుసు.. నేను స్నేహపూర్వకంగా వ్యవహరించే వ్యక్తిని.. ఆదరించండి..అందరికీ అందుబాటులో ఉంటానని.. అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కావాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. కోర్టు భవనాల సముదాయంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం కొండయ్య న్యాయవాదులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒనగూరే ప్రయోజనాలను, రాష్ట్రాభివృద్ధి మార్గం సుమగమం అయ్యేందుకు చేపట్టే కార్యాచరణను వివరించారు. న్యాయవాదులకు సంబంధించిన ఉమ్మడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాలకు విశేష ఆదరణ

కూటమి అభ్యర్థి కొండయ్య సోమవారం మండల పరిధిలోని గవినివారిపాలెం పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం, ఎలికవారిపాలెం, మేకలవారి దిబ్బ, కొండయ్యగారి దిబ్బ తదితర ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల వారు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి కొండయ్యకు విశేష స్పందన లభించింది. అనంతరం పుల్లాయపాలెంలో పోలేరమ్మ గుడి రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కొండయ్య పాల్గొన్నారు. ఆయా సందర్భాల్లో కొండయ్య మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. బీసీ డిక్లరేషన్‌తో ప్రత్యేకంగా బీసీలకు కలిగే రక్షణ, ఇతర ప్రయోజనాలను వివవరాంచారు. వారి సందేహాలను నివృత్తి చేశా రు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.


అంబడిపూడిలో ప్రచారం చేస్తున్న బాబీ

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ఇంటింటి ప్రచారంలో యువనేత కమల్‌కిషోర్

బల్లికురవ, ఏప్రిల్ 16 : వచ్చే ఎన్నికలలో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) కోరారు. మంగళవారం మండలంలోని చినఅంబడిపూడి, పెద అంబడిపూడి గ్రామాలలో కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బాబీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఒక్క చాన్స్ అంటూ వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేసి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. గ్రామాల నుంచి రాష్ట్రం వరకూ ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించకుండా మోసగించారన్నారు. సుభిక్ష, ప్రశాంతమైన పాలన కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలని, కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు బాబీ విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ తిరిగిన బాబీ సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం టీడీపీ కార్యకర్త గంగవరపు రమేష్ భార్య శ్రీదేవి అనారోగ్యంతో ఉండగా ఇంటికి వెళ్లి కమల్‌కిషోర్ వారిని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు దద్దాల అంజయ్య, మండలపు సుధాకర్, బొట్టగుంట కోటేశ్వరరావు, వేణుబాబు, సర్పంచ్ మైలా కుసుమకుమారి పాల్గొన్నారు.

కూలి పనికి రానివారికి మస్టర్లు

- వైసీపీ సానుభూతి పరులకు హాజరు వేస్తూ నిధులు స్వాహా
- విచారించి కట్టడి చేయాలని కూలీల విజ్ఞప్తి

బల్లికురవ, ఏప్రిల్ 16 : మండలంలోని ముక్తేశ్వరం పంచాయతీలో ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు వైసీపీ సానుభూతి పరులు గ్రామంలో లేకపోయినప్పటికీ వారు కూలి పనులకు వచ్చినట్లు మస్టర్లు వేసి హాజరు చూపుతున్నట్లు తెలిసింది. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున హాజరు చూపుతూ సొమ్ము కాజేస్తున్న తంతు పలు గ్రామాలలో జరుగుతున్నది. అధికారుల నామమాత్రపు తనిఖీల కారణంగానే ఉపాధిలో అవినీతి సాగుతోందని పలువురు అంటున్నారు. గ్రామాలలో అధికార పార్టీ నేతలు చెప్పిన విధంగా కొందరికి మస్టర్లు వేస్తూ పెద్ద ఎత్తున నిధులను స్వాహా చేస్తున్నట్లు తెలుస్తుంది. వెంటనే లోతైన విచారణ జరిపి దొంగ మస్టర్లకు చెక్ పెట్టాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

నేడు సీతారాముల కల్యాణోత్సవం

ఉప్పుటూరు(పర్చూరు), ఏప్రిల్ 16 : పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలోని శ్రీ కోనేటి ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు కాల్వ సత్యనారాయణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. స్వామివార్ల కల్యాణ వేడుకలకు తిరుమల, శ్రీశైలం బ్రహ్మోత్సవాల వ్యాఖ్యాత శ్రీ బృందావనం వెంకట రమణాచార్యులు సారథ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

చెరువులకు చేరని సాగర్ జలాలు

- అడుగంటడంపై ప్రజల్లో ఆందోళన
- నేటికీ నూతలపాడు మైనర్‌కు చేరని నీరు
- వేసవిలో సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి


ఎండిపోయిన నాగులపాలెం మంచినీటి చెరువు


నూతలపాడు మైనర్‌కు చేరని జలాలు

పర్చూరు, ఏప్రిల్ 16 : వేసవిని అధిక మించేందుకు మంచినీటి అవసరాల కోసం విడుదల చేసిన సాగర్ జలాలు చెరువులకు చేరక పోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. నీరు విడుదల చేసి ఎనిమిది రోజులు గడుస్తున్నా నేటికీ చెరువులకు చుక్కనీరు చేరలేదు. దీంతో వేసవిలో మంచినీటి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్చూరు మండల పరిధిలో ఉన్న 18 చెరువులు సాగర్, కొమ్మమూరి కాలువ ద్వారా నింపుకోవాల్సి ఉంది. అయితే పదిరోజుల పాటు నీటిని విడుదల చేసి ఆయా మంచినీటి చెరువులను నింపుతామని అధికారులు చెప్పున్నప్పటికీ గడువు ముగుస్తున్నా నేటికీ చెరువులకు నీరు చేరలేదు. ఇప్పటికే మండలంలోని చెరువులు నీరులేక అడుగంటాయి. ఉన్న అరకొర నీరు రంగుమారి కంపుకొడుతున్నాయి. గత్యంతరం లేక ఉన్న నీటితోనే ప్రజలు రోజులు వెళ్లదీస్తున్నారు. మంచినీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసినా ఫలితం కానరాకపోవటంతో ప్రజల్లో నైరాశ్యం నెలకొంది. దీనికి తోడు పర్చూరు ఆయకట్టు చివర ఉండడం, సాగర్ కాలువలను అభివృద్ధి చేయకపోవడంతో చిల్లచెట్లు, ముళ్లపొదలతో నిండిపోయి నీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పర్చూరు, నాగులపాలెం, అడుసుమల్లి తదితర గ్రామాల్లోని చెరువులు పూర్తిగా అడుగంటాయి. సాగర్ జలాల విడుదల నేపథ్యంలో చెరువులను నింపుకునేందుకు కాలువలను సిద్ధం చేసుకున్నా నేటికీ నూతలపాడు మైనర్‌కు నీరు చేరకపోవడంతో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అదనంగా మూడు టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నా ఆచరణకు నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ స్పందించి చెరువులకు నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.